


RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం

నిజానికి రాయల్ స్వరం

ద్వి భాషా దినపత్రిక

ROYAL JOURNALISM

గుంటూరు, సంపుటి : 03 సంచిక : 150 | శుక్రవారం 6 - 2 - 2026 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 | వెల : రూ.2-00

GUNTUR VOL-03 ISSUE - 150 CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 6 FRIDAY february 2026 PAGES : 8 Rs :2-00


# మీరు చేసింది మహా పాపం... ఏక సభ్య కమిషన్ వేస్తున్నాం: సీఎం చంద్రబాబు

- పామాయిల్, కెమికల్స్, జంతువుల కొవ్వుతో నెయ్యి తయారు చేశారని ఆగ్రహం
- దేవుడితో పెట్టుకోవద్దని, భక్తుల మనోభావాలను దెబ్బతీయొద్దని తీవ్ర హెచ్చరిక



అమరావతి: తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదంలో నెయ్యి కల్తీ వ్యవహారంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. గత వైసీపీ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా ఈ వ్యవహారాన్ని తొక్కిపెట్టి, భక్తుల మనోభావాలను దెబ్బతీసిందని, ఇది క్షమించరాని మహా పాపం అని ఆయన అభివర్ణించారు. దేవుడితో చెలగాటమాడితే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. గత ప్రభుత్వ హయాంలో హిందూ దేవాలయాలపై జరిగిన దాడులను, అపవిత్ర ఘటనలను గుర్తుచేస్తూ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇవాళ ఉండవల్లిలో కూటమి నేతల కీలక సమావేశం అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో చంద్రబాబు మాట్లాడారు.

**భక్తుల మనోభావాలతో ఆడుకోవద్దు**

కరడుగట్టిన నేరస్థులు అసత్యాన్ని ఎలా నమ్మిస్తారో, అలాగే గత పాలకులు ఇప్పుడు మాట్లాడుతున్నారని చంద్రబాబు అన్నారు. "సీబీఐ నివేదికలో కల్తీ లేదని ఎక్కడా చెప్పలేదు. అయినా, కల్తీ జరగలేదని ఎదురుదాడి చేస్తున్నారు. ఇది మంచి పద్ధతి కాదు. రాష్ట్రంలోని భక్తులందరికీ ఒక సామాన్య భక్తుడిగా విజ్ఞప్తి చేస్తున్నా. దేవునికి అపచారం జరిగినప్పుడు ముక్తకంఠంతో ఖండించాలి. ఈ దోషులను కఠినంగా శిక్షిస్తాం. ఏకసభ్య కమిషన్ వేసి సమగ్ర విచారణ జరిపిస్తాం. ఇప్పటివరకు ఉన్న నివేదికలన్నీ ఆ కమిషన్ ముందు ఉంచుతాం. అవసరమైతే కోర్టులోనూ అదనపు సమాచారం సమర్పిస్తాం. ఇది దేవుడిచ్చిన బాధ్యత, దైవ కార్యం. ఇలాంటివి పునరావృతం కాకుండా చూస్తాం" అని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు.

**దేవుడితో పెట్టుకోవద్దు.. ఇది దుర్మార్గమైన అపచారం**

వైసీపీ నేతలకు దేవుడిపై విశ్వాసం లేకపోవచ్చని, కానీ విశ్వాసం ఉన్న కోట్ల మంది భక్తుల మనోభావాలను దెబ్బతీసే హక్కు వారికి లేదని చంద్రబాబు హెచ్చరించారు. "అంతర్వేదిలో రథం తగలబడితే కందిరీగలు కొరికాయని, ఆంజనేయుడి విగ్రహాన్ని పగలగొడితే 'అదో బొమ్మే కదా, ఇంకోటి పెట్టుకోండి' అని అప్పటి పాలకులు ఎంతో గర్వంగా మాట్లాడారు. ఇవన్నీ చేస్తూ, తిరిగి మాపైనే నిందలు వేశారు. విశ్వాసం లేకపోతే దేవుడి జోలికి రావొద్దు. దేవుడి పవిత్రతను దెబ్బతీయడం దుర్మార్గం. చరిత్రలో ఇప్పటివరకు శ్రీ వెంకటేశ్వర స్వామి జోలికి ఎవరూ రాలేదు. బ్రిటిష్ వాళ్లు కూడా స్వామివారి సంప్రదాయాలను గౌరవించి, మరింత అభివృద్ధి చేశారు. అలాంటిది మీరు చేసిన ఈ పని దుర్మార్గమైన అపచారం" అని ఆయన తీవ్రంగా ఖండించారు.

**సీఎంగా బాధ్యతలు చేపట్టగానే ప్రక్షాళన**

తాను ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత తొలి ప్రాధాన్యతగా పరిపాలన, దైవ కార్యాల ప్రక్షాళనపై దృష్టి సారించానని చంద్రబాబు వివరించారు. "ముఖ్యమంత్రిగా నా కార్యకలాపాలు ప్రారంభించేందుకు ఒక ప్రిన్సిపల్ సెక్రటరీని నియమించడం నా మొదటి సంతకం. మానవ సేవ కన్నా ముందు మాధవ సేవ ముఖ్యమని భావించి, ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు తిరుమల ప్రక్షాళన కోసం టీటీడీ ఈఓగా శామలరావును నియమిస్తూ రెండో సంతకం చేశాను. ఈ రెండు పనులు పూర్తి చేశాకే ఇతర కార్యక్రమాలు చేపట్టాను" అని ఆయన తెలిపారు. అనంతరం తిరుమలలో పరిస్థితులను సమీక్షించి, కల్తీ జరుగుతోందన్న అనుమానంతో నెయ్యి శాంపిళ్లను నేషనల్ డెయిరీ డెవలప్‌మెంట్ బోర్డ్ (ఎన్‌డీడీబీ)కు పంపించామని, ఆ నివేదికలోనే కల్తీ వాస్తవాలు బయటపడ్డాయని స్పష్టం చేశారు.

**2022లోనే నివేదిక.. అయినా తొక్కిపెట్టారు**

ఈ కల్తీ వ్యవహారం కొత్తగా బయటపడింది కాదని, 2022లోనే గత వైసీపీ ప్రభుత్వానికి దీనిపై నివేదిక అందిందని చంద్రబాబు సంచలన విషయాలు వెల్లడించారు."2022లో సీఎఫ్టీఆర్ఐ (జఖీ=×) ఇచ్చిన నివేదికలో నెయ్యి కల్తీ జరుగుతోందని చాలా స్పష్టంగా ఉంది. కానీ, ఆ నివేదికను వాళ్లు ఉద్దేశపూర్వకంగా తొక్కిపెట్టారు. యథేచ్ఛగా కల్తీ నెయ్యి సరఫరాను కొనసాగించారు" అని ఆయన ఆరోపించారు. ఇప్పుడు ఏర్పాటైన సిట్ విచారణలో మరింత భయంకరమైన నిజాలు బయటపడ్డాయని, నెయ్యి తయారీలో పామాయిల్, ప్రమాదకర రసాయనాలు, చివరికి జంతువుల కొవ్వు (యానిమల్ ఫ్యాట్) కూడా వాడుతున్నట్లు తేలిందని ముఖ్యమంత్రి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.

గత ఐదేళ్లలో హిందూమతంపై దాడి

గత ఐదేళ్ల వైసీపీ పాలనలో హిందూ దేవాలయాలు, సంప్రదాయాలపై దాడులు పరాకాష్టకు చేరాయని చంద్రబాబు విమర్శించారు. "ఒకప్పుడు ఇదే అసెంబ్లీలో తిరుమల రెండు కొండలే, ఏడు కొండలు కాదని మాట్లాడినప్పుడు మేం వ్యతిరేకించాం. విజయనగరంలో రాముడి విగ్రహం తల నరికివేస్తే, అక్కడికి వెళ్లి వాస్తవాలు తెలుసుకోవాలనుకున్న నాపైనే కేసు పెట్టారు. అంతర్వేదిలో రథం తగలబడితే ఎలుకలు కొరికాయని చెప్పారు. ఆంజనేయుడి విగ్రహాన్ని పగలగొడితే 'అదో బొమ్మే కదా, ఇంకోటి పెట్టుకోండి' అని అప్పటి పాలకులు ఎంతో గర్వంగా మాట్లాడారు. ఇవన్నీ చేస్తూ, తిరిగి మాపైనే నిందలు వేశారు" అని ఆయన మండిపడ్డారు.

## బార్లను లాటరీ తో ఎంపిక చేసిన జాయింట్ కలెక్టర్ నవీన్

మచిలీపట్నం : ఇటీవల జిల్లావ్యాప్తంగా మిగిలిపోయిన 11 బార్ల




దరఖాస్తులకు లాటరీ విధానాన్ని నిర్వహించారు. 6 బార్లకు మొత్తం 37 దరఖాస్తులు స్వీకరించారు. ఈ దరఖాస్తులను జాయింట్ కలెక్టర్ ఎం నవీన్ గురువారం లాటరీ విధానంతో ఎంపిక చేశారు. 2026-28 సంవత్సరానికి జిల్లావ్యాప్తంగా ఖాళీగా ఉన్న మొత్తం 11 బార్లకు 6 బార్లకు మాత్రమే దరఖాస్తులు వచ్చాయి. మచిలీపట్నం కార్పొరేషన్ పరిధిలో ఐదు బార్లకు, గుడివాడ మున్సిపాలిటీ పరిధిలో 1 బారు కు లాటరీ విధానంలో లైసెన్సు లు జాయింట్ కలెక్టర్ ఎం నవీన్ మంజూరు చేశారు. కనీసం నాలుగు దరఖాస్తులు రాని ఐదు బార్ల ఎంపిక చెయ్యలేదు.గుడివాడ మున్సిపాలిటీ పరిధిలో 4 బార్లకు, పెడన మున్సిపాలిటీ పరిధిలో 1 కి దరఖాస్తులు రాకపోవటంతో వాటికి లాటరీ విధానంను రద్దు చేస్తున్నట్లు ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ అధికారులు తెలిపారు.

## తిరుమల లడ్డూపై దుష్ప్రచారం చేస్తున్నారు: ఢిల్లీలో వైసీపీ ఎంపీల మీడియా సమావేశం

అమరావతి: తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదంపై ముఖ్యమంత్రి చంద్రబాబు, కూటమి నేతలు చేస్తున్న ఆరోపణలను వైసీపీ ఎంపీలు తీవ్రంగా ఖండించారు. లడ్డూ తయారీలో వాడే నెయ్యిలో జంతువుల కొవ్వు కలిపారన్న ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని, సీబీఐ నివేదిక కూడా ఇదే విషయాన్ని స్పష్టం చేసిందని వారు తెలిపారు. ఉండవల్లిలో కూటమి నేతలు చేసిన విమర్శలకు కౌంటర్‌గా గురువారం ఢిల్లీలో వైసీపీ ఎంపీలు వైవీ సుబ్బారెడ్డి, మిథున్ రెడ్డి, గురుమూర్తి మీడియా సమావేశం నిర్వహించారు. రాజకీయ ప్రయోజనాల కోసం భక్తుల మనోభావాలను దెబ్బతీసేలా చంద్రబాబు వ్యవహరిస్తున్నారని వారు మండిపడ్డారు.లడ్డూ ప్రసాదంలో జంతువుల కొవ్వు కలిపారంటూ వచ్చిన ఆరోపణలపై సుప్రీంకోర్టు నియమించిన ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) విచారణ జరిపి, అందులో నిజం లేదని తేల్చిందని వైసీపీ నేతలు గుర్తుచేశారు. ఆ తర్వాత సీబీఐ కూడా అదే నిర్ధారణకు వచ్చిందని పేర్కొన్నారు. అయినా, కూటమి ప్రభుత్వం కావాలనే విషప్రచారం చేస్తూ, ఫ్లెక్సీలు పెట్టి ప్రజలను తప్పుదోవ పట్టిస్తోందని వారు ఆరోపించారు.

**ఏ ప్రమాణానికైనా సిద్ధం: వైవీ సుబ్బారెడ్డి**

టీటీడీ మాజీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి మాట్లాడుతూ.. తనపై చేస్తున్న ఆరోపణల్లో ఏమాత్రం నిజం లేదని, ఎలాంటి పరీక్షకైనా తాను సిద్ధమని సవాల్ విసిరారు. "నేను టీటీడీ ఛైర్మన్‌గా ఎలాంటి అవినీతికి పాల్పడలేదు. తిరుమల పవిత్రతకు భంగం కలిగించే పనులు చేయలేదు. స్వామివారి సాక్షిగా ఏ ప్రమాణం చేయడానికైనా నేను రెడీ. అవసరమైతే



దేవుడి ముందు సత్యశోధన (పాలిగ్రాఫ్) పరీక్షకు కూడా సిద్ధంగా ఉన్నాను" అని ఆయన స్పష్టం చేశారు. నెయ్యి సరఫరాను పెంచేందుకే నిబంధనలు సవరించామని, నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడలేదని వివరించారు. వివాదాస్పదమైన 'బోలె బాబా' కంపెనీ సరఫరా నిబంధనల సవరణకు ముందే జరిగిందని, అది కూడా టీడీపీ హయాంలోనే మొదలైందని గుర్తుచేశారు. తనపై ఆరోపణలు ఎదుర్కొంటున్న చిన్న అప్పన్న తన పీఏ కాదని, కేవలం ఏపీ భవన్‌లో లైజన్ ఆఫీసర్ మాత్రమేనని ఆయన తేల్చిచెప్పారు.

**దేవుడిని రాజకీయాలకు వాడుకుంటున్నారు: మిథున్ రెడ్డి**

వైసీపీ లోక్‌సభా పక్ష నేత మిథున్ రెడ్డి మాట్లాడుతూ.. చంద్రబాబు రాజకీయ లబ్ధి కోసం పవిత్రమైన వెంకటేశ్వర స్వామిని కూడా వాడుకుంటున్నారని, ఇది ఘోరమైన తప్పని విమర్శించారు. "సిట్ నివేదిక చంద్రబాబు ఆరోపణలు అబద్ధమని తేల్చింది. దాన్ని జీర్ణించుకోలేక ఇప్పుడు మళ్లీ కొత్త కమిటీలు వేసి బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారు. వైవీ సుబ్బారెడ్డి గారు వెంకటేశ్వర స్వామికి పరమ భక్తుడు. అలాంటి వ్యక్తిపై ఇలాంటి నీచమైన ఆరోపణలు చేయడం దుర్మార్గం" అని మిథున్ రెడ్డి అన్నారు.

**వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికే ఈ కుట్ర: గురుమూర్తి**

తిరుపతి ఎంపీ గురుమూర్తి మాట్లాడుతూ.. సీబీఐ, సిట్ నివేదికలు టీడీపీ ప్రభుత్వానికి చెంపపెట్టు లాంటివని, అందుకే ఆ నివేదికలను పక్కనపెట్టి మళ్లీ కుట్రలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. "ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైంది. ప్రజల నుంచి వస్తున్న వ్యతిరేకతను పక్కదారి పట్టించేందుకే లడ్డూ వివాదాన్ని తెరపైకి తెచ్చారు. గత జనవరి నుంచి టీటీడీ ప్రతిష్టను దెబ్బతీయడమే లక్ష్యంగా పనిచేస్తున్నారు" అని ఆరోపించారు. తమ ప్రభుత్వ హయాంలో ఆరోపణలు రాగానే 'బోలె బాబా' కంపెనీని బ్లాక్‌లిస్ట్‌లో పెట్టామని, కానీ ఇప్పుడు కావాలనే పాత విషయాలను తవ్వి తీస్తున్నారని విమర్శించారు. దేవుడితో రాజకీయాలు చేసేవారికి తగిన శిక్ష తప్పదని ఆయన హెచ్చరించారు. దర్యాప్తు సంస్థల నివేదికలను గౌరవించి, అసత్య ప్రచారాలను వెంటనే ఆపాలని వైసీపీ నేతలు డిమాండ్ చేశారు.

## ఆ నమ్మకంతోనే ఏపీకి పెట్టుబడుల వెల్లువ: చింతకాయల విజయ్

అమరావతి: కూటమి ప్రభుత్వంపై ఏర్పడిన బలమైన నమ్మకంతోనే ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడులు వెల్లువెత్తుతున్నాయని, దేశవ్యాప్తంగా వచ్చిన సర్వేల్లో ఏపీ అగ్రస్థానంలో నిలిచిందని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ అన్నారు. గురువారం మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. రాష్ట్ర నాయకత్వం, పాలనపై దేశవ్యాప్తంగా చర్చ జరుగుతోందని, ఇది మాటల ప్రచారం కాదని, గణాంకాలే నిదర్శనమని స్పష్టం చేశారు.దేశంలోని మొత్తం పెట్టుబడుల్లో సుమారు 25.3 శాతంతో ఏపీ నెంబర్ వన్ స్థానంలో ఉందని, పెట్టుబడుల ఆకర్షణలో ముంబయి, మహారాష్ట్ర వంటి రాష్ట్రాలను కూడా అధిగమించిందని విజయ్ వివరించారు. గతంలో భయపడి పారిపోయిన పెట్టుబడిదారులు ఇప్పుడు పోటీపడి రాష్ట్రానికి రావడం కూటమి ప్రభుత్వంపై విశ్వసనీయతకు నిదర్శనమన్నారు. ఈ అభివృద్ధి కారణంగానే గత ప్రభుత్వంతో పోలిస్తే రాష్ట్రంలో తలసరి ఆదాయం 12 శాతం పెరిగిందని తెలిపారు. పరిశ్రమలు, ఉద్యోగాలు పెరిగితేనే ఇది సాధ్యమని, ఇది కూటమి పాలన ఫలితమేనని అన్నారు.ఉద్యోగాల కల్పన విషయంలోనూ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని, మంత్రి నారా లోకేష్ నేతృత్వంలో మెగా డీఎస్సీ ద్వారా 16 వేలకు పైగా ఉద్యోగాలు కల్పించిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనని విజయ్ తెలిపారు. మాటల్లో కాకుండా చేతల్లో ఉద్యోగాలు చూపించిన నాయకత్వం తమదని, గత పాలనలో నిరుద్యోగులను మోసం చేసిన పరిస్థితి ఇప్పుడు లేదన్నారు.గత ప్రభుత్వ హయాంలో మహిళలపై అఘాయిత్యాలు, అరాచకాలు పెరిగిపోయాయని, ఐదేళ్లు రాజకీయ కుతంత్రాలతోనే గడిచిపోయాయని



ఆయన తీవ్రంగా విమర్శిం చారు. కూటమి ప్రభుత్వం వచ్చాక చట్టపాలన అమలవుతోందని, నేరస్తులు భయపడే పరిస్థితి ఏర్పడిందని, ఫలితంగా క్రైమ్ రేటు గణనీయంగా తగ్గిందని చెప్పారు.రాజధాని అమరావతిని మళ్లీ అభివృద్ధి పథంలో పెట్టిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుదేనని విజయ్ అన్నారు. ఒకప్పుడు నిరసనలతో ఉన్న అమరావతి, ఇప్పుడు ఏ స్థాయిలో అభివృద్ధి చెందుతోందో గూగుల్ మ్యాప్‌లో చూస్తే తెలుస్తుందన్నారు. విశాఖలో ప్రధాని చేతుల మీదుగా దేశంలోనే అతిపెద్ద గ్రీన్ హైడ్రోజన్ హబ్ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేయించడం చంద్రబాబు దార్శనికతకు నిదర్శనమని కొనియాడారు. గాజువాక స్టీల్ ప్లాంట్‌కు నిధులు విడుదల చేయించి ఆ ప్రాంత అభివృద్ధికి బాటలు వేశారని గుర్తుచేశారు. విధ్వం సం నుంచి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తూ, తెలుగు ప్రజలు గర్వపడేలా పాలన సాగిస్తున్నారని చింతకాయల విజయ్ పేర్కొన్నారు.

## కల్తీనెయ్యి..లడ్డూ గట్టిదనం గురించి ప్రశ్నిస్తే

### ఆర్గానిక్ నెయ్యి పేరుతో బురిడీ కొట్టించారు: తిరుమల కల్తీపై మరోమారు మంత్రి పయ్యావుల విమర్శలు

అమరావతి: శ్రీవారి లడ్డూ కల్తీ విషయంలో అనుమానాలపై వాస్తవాలు చెబుతున్నామని ఏపీ ఆర్థిక శాఖా మంత్రి పయ్యావుల కేశవ్ స్పష్టం చేశారు. వేంకటేశ్వర స్వామి లడ్డూ గట్టిగా ఉందని, సువాసన లేదని భక్తులు గతంలో తమకు ఫిర్యాదు చేశారని తెలిపారు. అప్పటి ఈవో ధర్మారెడ్డికి పోటు కార్మికులు చెపితే.. ఆర్గానిక్ నెయ్యి అలానే ఉంటుందని చెప్పారని ప్రస్తావించారు. ఈవో తన విధి నిర్వహణలో భాగంగా శాంపిల్స్ పంపారని గుర్తు చేశారు. రిపోర్టుతో అందరు నివ్వెరపోయారన్నారు. కల్తీ జరిగినట్లుగా నివేదిక వచ్చిందని పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు. గురువారం ఆయన అమరావతి సచివాలయంలో మీడియాతో మాట్లాడారు. నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఆ విషయాలను ప్రజల ముందు పెట్టారని, నాటి రిపోర్టును వివరించారని మంత్రి పయ్యావుల కేశవ్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ.. 'ఈ కల్తీ వ్యవహారాన్ని తేల్చడానికి సిట్‌ను ఏర్పాటు చేశాం. దీనిలో మరో ఇద్దరు అధికారులను యాడ్ చేసి సీబీఐ ఆధ్వర్యంలో దర్యాప్తు చేయాలని నిర్ణయించారు. టీటీడీలో ఇలాంటివి భవిష్యత్తులో జరగకుండా చూడాలన్నారు. ప్రతి ఒక్కటీ తెలిసే జరిగింది. తెలియక కాదు... సీఎఫ్టీఆర్ఐ కూడా మరో నివేదిక ఇచ్చింది. బెటాసిస్టో స్టిరాయ్ దీనిలో ఉన్నట్లు పేర్కొంది. ఇంత తెలిసిన తర్వాత కూడా టీటీడీ మాజీ చైర్మన్ ఈ విషయాన్ని తొక్కిపెట్టారు. 60 లక్షల లీటర్లు కల్తీ నెయ్యి సరఫరా చేశారు, రూ.234 కోట్లు దుర్వినియోగమైంది' అని మంత్రి పయ్యావుల కేశవ్ వెల్లడించారు. చిన్న అప్పన్న బోలేబాబా డెయిరీ దగ్గరకు వెళ్లి ఈ టెండర్ ఇవ్వాలని కోరారని.. వారు అంగీకరించలేదని మంత్రి పయ్యావుల కేశవ్ తెలిపారు. 'వారిని బ్లాక్ లిస్ట్‌లో పెట్టారు. తర్వాత కూడా వారి సంస్థను తీసుకోవడం కుదరదని.. ఏఆర్ డెయిరీ, వైష్ణవి డెయిరీల ద్వారా సరఫరా చేయించారు. కిలోకు రూ.35లు నష్టానికి వారు సరఫరా చేశారు. ఇది వారికి ఎలా సాధ్యమైందో ఆలోచించాలి. రూ.320లకు నెయ్యి ఎలా ఇచ్చారు... బోలే బాబా అనే సంస్థ నెయ్యి అని పిలువబడే నెయ్యిని తయారు




చేశారు. ఫామాయిల్, పామ్ కెర్నల్ ఆయిల్‌ను నెయ్యి వాసన వచ్చేలా, రంగువచ్చేలా తయారు చేశారు. బోలేబాబాలో పదిమంది ఉద్యోగులు మాత్రమే ఉన్నారు. వీరిలో స్వీపర్లు, వాచ్‌మెన్‌లు కాకుండా ఆరుగురు ఉన్నారని మంత్రి పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNALISM

# వైసీపీ నాయకులు అసత్య ప్రచారాలు మానుకోవాలి



రాయల్ జర్నలిజం (చీరాల), ఫిబ్రవరి 05:
వైఎస్ఆర్ సీపీ నాయకులు తిరుపతి లడ్డు విషయంలో అసత్య ప్రచారాలు మానుకోవాలని ఉమ్మడి ప్రకాశం జిల్లా జనసేన కార్యదర్శి గూడూరు శివరామ ప్రసాద్ అన్నారు. చీరాల పట్టణంలోని జనసేన పార్టీ కార్యాలయంలో నాయకులు తిరుపతి లడ్డు విషయమై గురువారం విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు మాట్లాడుతూ తిరుపతి లడ్డు విషయంలో వైసీపీ అసత్య ప్రచారాలు చేసి ప్రజాదరణ పొందాలని చూస్తున్నారని రాష్ట్ర ప్రజలు అన్ని గమనిస్తున్నారన్నారు. ఇప్పటికే ప్రజా ఆగ్రహానికి గురైన వైసీపీ పదకొండు సీట్లకు ప్రజలు పరిమితం చేశారని ఇప్పటికైన తప్పుడు ప్రచారాలు మానుకోవాలని హితవు పలికారు. ఎర్రగొండపాలెం ఎమ్మెల్యే తాడిపర్తి చంద్రశేఖర్ జనసేన అంతర్గత విషయాలపై ఉన్న శ్రద్ధ ప్రజలను పాలించడంలో చూపించాలని జనసేన పార్టీ విషయాలపై అంత మక్కువ అవసరం లేదని అన్నారు. తిరుపతి వేంకటేశ్వర స్వామి జోలికి వెళ్ళిన ఎవరిని స్వామి వదిలిపెట్టలేదని సిట్ అధికారులు ఏం చెప్పారో ప్రజలందరికీ తెలుసని వాస్తవాలని వక్రీకరించి ప్రజలను పక్కదారి పట్టించలేరన్నారు. అంబటి రాంబాబు విషయాన్ని అడ్డం పెట్టుకొని కుల రాజకీయాలు చేస్తాను అంటే ప్రభుత్వం చూస్తూ ఊరుకోదని చట్టబద్ధ పాలనే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఇప్పటికైన వైసీపీ నేతలు వాళ్ళు దగ్గర పెట్టుకొని మాట్లాడాలని సిట్ పూర్తి స్థాయి నివేదికలు అందించాక తిరుపతి లడ్డు దోషులకు చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. కార్యక్రమంలో ఉమ్మడి ప్రకాశం జిల్లా జనసేన కార్యదర్శి గూడూరు శివరామ ప్రసాద్, వేటపాలెం మండల జనసేన అధ్యక్షులు ఉగ్గిరాల మార్కండేయులు, చీరాల పట్టణ జనసేన నాయకులు అనుమకొండ కిషోర్, ఎరిచర్ల అశోక్ కుమార్, గోకుల్ కిరణ్ పాల్గొన్నారు.

# గ్రామ / వార్డు సచివాలయ సిబ్బంది అందుబాటులో ఉండాలి

## గ్రామ / వార్డు సచివాలయ సిబ్బందిని నో క్యాటగిరి నుండి ఎస్ క్యాటగిరి తీసుకురావాలి: జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్



రాయల్ జర్నలిజం (బాపట్ల), ఫిబ్రవరి 05 : ఓడి,డిప్యూటేషన్ పై ఉన్న గ్రామ/ వార్డు సచివాలయ సిబ్బందిని శాఖల వారిగా జాబితా సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ తెలిపారు. గురువారం జిల్లా కలెక్టరేట్ లోని న్యూ వీడియో కాన్ఫరెన్స్ హల్ నందు డి ఆర్ ఓ.జి.గంగాధర్ గౌడ్ తో కలసి(గ్రామ/వార్డు సచివాలయ వ్యవస్థ) కు సంబంధించి సిబ్బంది ఓ డి, డెప్యూటేషన్ లకు సంబంధించి వివిధ శాఖల తో సమన్వయ సమావేశం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఓడి,డిప్యూటేషన్ పై ఉన్న గ్రామ/ వార్డు సచివాలయ సిబ్బందిని శాఖల వారిగా జాబితా సిద్ధం చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.గ్రామ/వార్డు సచివాలయ సిబ్బందికి పోస్టింగ్,బదిలీ చేసే అధికారం జిల్లా కలెక్టర్ మాత్రమే ఉందన్నారు. నో క్యాటగిరి నుండి ఎస్ క్యాటగిరి కి సచివాలయ సిబ్బందిని తీసుకు రావాలన్నారు. అనధికారికంగా విధుల నుండి గైర్హాజరు వారిని, సెలవుల పై వెళ్లిన వారికి సంబంధించి మండల వారిగా జాబితాను ఈ ఆఫీసు ద్వారా జిల్లా కలెక్టర్ కి పంపించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గ్రామ/ వార్డు సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజలకు అందిస్తున్న సేవల్లో ఎలాంటి ఆలస్యం లేదా నిర్లక్ష్యం ఉండకూడదని తెలిపారు. వైద్య, పంచాయతీరాజ్, వ్యవసాయ, పంచాయితీ, పోలీస్, పశుసంవర్ధక, మున్సిపల్ శాఖ వారి కేటాయించిన సచివాలయాల్లోనే విధులు నిర్వహించాలని ఆదేశించారు. గ్రామ / వార్డు సచివాలయ సేవల అమలుపై క్షేత్రస్థాయిలో జిల్లా ,మండల స్థాయి అధికారులు పర్యవేక్షణ చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్డీఓ పి.గ్లోరియా, కలెక్టరేట్ ఏ ఓ.మల్లిఖార్జున రావు,డియం ఎ హెచ్ ఓ.డాక్టర్ విజయమ్మ,జిల్లా వ్యవసాయ అధికారిణి,విజయ నిర్మల,డి పి ఓ.ప్రభాకర్ రావు,పశుసంవర్ధక శాఖ, జెడి.వేణుగోపాల్, డి యల్ డి ఓ.విజయలక్ష్మి,గ్రామ / వార్డు సచివాలయాల జిల్లా కోఆర్డినేటర్ యశ్వంత్ మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అక్షరాస్యులుగా మార్చడమే లక్ష్యంగా...



రాయల్ జర్నలిజం ( ఒంగోలు) ఫిబ్రవరి 5 :అక్షరాంధ్ర కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని, ప్రతి మహిళ చదవడం, వ్రాయడం నేర్చుకుని అక్షరాస్యులగా మారాలని జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు, పిలుపునిచ్చారు. ఉల్లాస్ కార్యక్రమంలో భాగంగా సింగరాయకొండ మండలం, పాకల గ్రామంలో నిర్వహిస్తున్న అక్షరాంధ్ర కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు గురువారం సాయంత్రం సందర్శించారు. అక్షరాలు దిద్దుతున్న మహిళలతో మాట్లాడి, వారి అభ్యాస సామర్థ్యాన్ని తెలుసుకున్నారు. హాజరవుతున్న మహిళలు, బోధనా పద్ధతులు, తరగతుల నిర్వహణ, హాజరు నమోదు తదితర అంశాలపై వాలంటీర్‌ను అడిగి తెలుసుకున్నారు. ప్రతి మహిళ రోజుకు కనీసం ఒక్క గంట సమయం కేటాయించి చదవడం, వ్రాయడం నేర్చుకోవాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఉల్లాస్ అక్షరాంధ్ర అక్షరాస్యతా కార్యక్రమాన్ని చదువురాని వారి కోసం ఏర్పాటు చేసిందని, రోజువారీ కార్యక్రమాలు ముగించుకున్న తర్వాత రాత్రి వేళల్లో చదువు కోడానికి ఒక చక్కని అవకాశం కల్పించిందన్నారు. ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకుని, ప్రతి ఒక్కరూ కనీస విద్యావంతులుగా ఎదగాలని అన్నారు. దీనికోసం ప్రత్యేకంగా రూపొందించిన పుస్తకాలను కూడా అభ్యాసకులకు అందించడం జరిగిందని, దీని ద్వారా చదవడం, వ్రాయడం, చిన్న పరీక్షలు సులువుగా వ్రాసే ధైర్యం వస్తుందని అన్నారు. ఒక్క వారం రోజుల్లోనే కొన్ని మాటలు చదవడం, వ్రాయడం కూడా వస్తుందని, అందించిన పుస్తకాలు పూర్తయ్యే వరకు నేర్చుకుంటే అన్ని వస్తాయని ఇంట్లో ఉన్న పిల్లలకు కూడా మీ ద్వారా చదివించడానికి చక్కని అవకాశం ఏర్పడుతుందని అన్నారు. సంతకం నేర్చిన మహిళలు ఆర్థికంగా ప్రగతి సాధిస్తారని, కుటుంబ వ్యవహారాలను కూడా సరిదిద్దుకునే అవకాశం ఏర్పడుతుందన్నారు. జిల్లాలో లక్షా,29 వేల 497 మందిని ఈ కార్యక్రమం ద్వారా అక్షరాస్యులుగా మార్చాలని లక్ష్యంగా నిర్ణయించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ లక్ష్మీ ప్రసన్న, జడ్పీ సిఈఓ చిరంజీవి, డిఆర్డిఏ పిడి నారాయణ, వయోజన డిడి డి జగన్ మోహన్ రావు, తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో ఉన్న కార్పెంటర్‌కు ఆర్థిక సాయం



రాయల్ జర్నలిజం (వేటపాలెం), ఫిబ్రవరి 05: అనారోగ్యంతో బాధ పడుతున్న కార్పెంటర్‌కు వేటపాలెం కార్పెంటర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం అందజేశారు. వేటపాలెంకు చెందిన కార్పెంటర్ సత్య దాసు గత కొంతకాలంగా అనారోగ్యంతో మంచానికే పరిమితం కాగా అతని వైద్య ఖర్చులకు రూ. 4వేలు అసోసియేషన్ తరుపున గురువారం అందజేశారు. కార్యక్రమంలో అసోఇస్యేషన్ ప్రతినిధులు, కార్పెంటర్లు గాదె శ్రీను, భగవాన్, జీడీ మేస్త్రి, పాములు, సామేలు, నాగూర్, ప్రసాద్, సుభాని, తదితరులు పాల్గొన్నారు.


# సముద్ర స్నానానికి వెళ్లి ఇద్దరు విద్యార్థుల గల్లంతు

## ఇద్దరు క్షేమం: రెవిన్యూ, పోలీస్, మెరైన్, అగ్నిమాపక శాఖ గాలింపు చర్యలు



సముద్ర ఒడ్డున సురక్షితంగా ఉన్న విద్యార్థులు హేమంత్, హేమ వర్ధన్

రాయల్ జర్నలిజం (చిన్నగంజాం), ఫిబ్రవరి 05:
పుట్టినరోజు వేడుకలు ఆ కుటుంబంలో విషాదం నింపాయి. సరదాగా గడపటానికి వెళ్లిన నలుగురిలో ఇద్దరు విద్యార్థులు గల్లంతు కాగా, ఇద్దరు క్షేమంగా ఉన్నారు. చిన్నారుల గల్లంతుతో ఆయా కుటుంబాలు విషాదంతో వేదనకు గురవుతున్నారు. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం పర్చూరు నియోజకవర్గం ఇంకొల్లు మండలం దుద్దుకూరు గ్రామానికి చెందిన చందులూరి శ్రీరామ్ (15) పుట్టినరోజు సందర్భంగా దుద్దుకూరు జడ్పీ హైస్కూల్లో టెన్త్ క్లాస్ చదువుతున్న తోటి స్నేహితులు బిక్కి అవినాష్, తాటిపర్తి హేమంత్, గుంజి హేమవర్ధన్ నలుగురు విద్యార్థులు గురువారం సాయంత్రం మూడు గంటల సమయంలో ఒక బైక్ మీద చిన్నగంజాం మండలం బాపయ్యనగర్ బీచ్ దగ్గర సముద్రంలో మునగడానికి వెళ్లారు. అవినాష్, శ్రీరామ్ 15) ఇద్దరు సముద్రంలో నీట మునిగి ఆచూకీ తెలియలేదు. హేమంత్, హేమ వర్ధన్ సముద్రం ఒడ్డునే ఉండటంతో క్షేమంగా ఉన్నారు. సమాచారం అందుకున్న ఎస్సై పోలీసులు,



గల్లంతయిన బిక్కి అవినాష్



గల్లంతయిన చందలూరి శ్రీరామ్

స్థానిక పోలీస్, రెవిన్యూ, అగ్నిమాపక శాఖ అధికారుల సమన్వయంతో ఆచూకీ లేకుండా పోయిన విద్యార్థుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు. ఈ ఘటనతో జిల్లాలోని తీర ప్రాంతం ఉలిక్కిపడింది. విద్యార్థులు గల్లంతు కావడం పట్ల స్థానికులు ఆందోళనకు గురవుతున్నారు. మెరైన్ సీఐ జి. రమేష్ బాబు, ఇంకొల్లు సీఐ రమణయ్య, తహసీల్దార్ ప్రభాకర్ రావు, ఫైర్ సిబ్బంది గాలింపు చర్యలను పర్యవేక్షిస్తున్నారు.

# ఆణుమల్లిపేటకు పశువైద్యశాల మంజూరు



రాయల్ జర్నలిజం (వేటపాలెం), ఫిబ్రవరి 05:
పశు పోషకులు, రైతులు దీర్ఘకాలికంగా ఎదురుచూస్తున్న మండలంలోని దేసాయిపేట పంచాయతీ ఆనుమల్లిపేటకు పశువైద్యశాల ఏర్పాటుకు నిధులు మజూరైనాయని సీనియర్ టీడీపీ నాయకులు నాసిక వీరభద్రయ్య తెలిపారు. చీరాల శాసనసభ్యులు ఎం ఎం. కొండయ్య చొరవతో పశు వైద్యసాల సమస్య పరిష్కారం లభించి రూ. 50 లక్షలతో నిర్మాణానికి సిద్ధం వడం పట్ల గురువారం నిర్మాణ ప్రాంగణంలో టీడీపీ నాయకులు, రైతులు, పశు పోషకులు ఎమ్మెల్యేకి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చీరాల ఏఎంసీ చైర్మన్ కె. జనార్దన్ గారు, సీనియర్ నాయకలు నాసిక వీరభద్రయ్య, వెటర్నరీ డాక్టర్ భాగ్యశ్రీ, యువత నాయకుడుకె. నాగు, సీనియర్ నాయకుడు గుత్తి ప్రసాద్, ఏఎంసీ డైరెక్టర్ సీహెచ్. గాయత్రీ, వెంకటేశ్వర్లు, నాగమల్లేశ్వరావు, చెంచులు, శ్రీను, మహిళలు, రైతులు పాల్గొన్నారు.

# పేదల ఆరోగ్య రక్షణకు ప్రభుత్వం అండ

**భీమవరం**

పేదల ఆరోగ్య రక్షణకు ప్రభుత్వం అండగా ఉంటుందని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు అంజిబాబు అన్నారు. భీమవరం ఎమ్మెల్యే కార్యాలయంలో 32 మంది లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ రూ 17,63,142 ల చెక్కులను ఎమ్మెల్యే అంజిబాబు అందించారు. రాష్ట్ర ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమం, ఆరోగ్యం పట్ల పూర్తి భరోసా కల్పిస్తోందన్నారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా చికిత్సకు తగిన ఆర్థిక సాయం అందిస్తోందని, సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఎందరో నిరుపేదల ప్రాణాలు నిలబడుతున్నాయన్నారు. ఇప్పటి వరకు భీమవరం నియోజకవర్గంలో 542 మందికి రూ 4,52,66,121 లను అందించామని అన్నారు. కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు వీర మహిళలు తెలుగు మహిళలు పాల్గొన్నారు.

# ఏపీ విత్తన ధ్రువీకరణ సంస్థ డైరెక్టర్‌గా మాలంపాటి



రాయల్ జర్నలిజం (కారంచేడు), ఫిబ్రవరి 05:
కారంచేడు మండలం స్వర్ణ గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాలంపాటి సత్యనారాయణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విత్తన ధ్రువీకరణ సంస్థ డైరెక్టర్‌గా అధికారికంగా బాధ్యతలు చేపట్టారు. గత నెల 31వ తేదీన రాష్ట్ర ప్రభుత్వం మాలంపాటి సత్యనారాయణను ఏపీ విత్తన ధ్రువీకరణ సంస్థ డైరెక్టర్‌గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. ఆ ఉత్తర్వుల మేరకు నేడు ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మాలంపాటి సత్యనారాయణ మాట్లాడుతూ, అన్నదాతల అభ్యున్నతే తన ధ్యేయమని, రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించేందుకు అహర్నిశలు కృషి చేస్తానని తెలిపారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని సంస్థ పనితీరును మరింత బలోపేతం చేస్తానని పేర్కొన్నారు. తనకు రాష్ట్రస్థాయి కీలక బాధ్యతలు అప్పగించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, అలాగే తనపై విశ్వాసం ఉంచిన ఎమ్మెల్యే ఏలూరి సాంబశివ రావుకి మాలంపాటి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# పర్యావరణ సమస్యలు తలెత్తకుండా అధికారులు చర్యలు తీసుకోవాలి

రాయల్ జర్నలిజం (బాపట్ల), ఫిబ్రవరి 05 :
పర్యావరణం పరిరక్షణలో భాగంగా పట్టణ ప్రాంతాలలో వెలువడే చెత్త, మురుగును పద్ధతి ప్రకారం తొలగించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, తెలిపారు. జాతీయ హరిత ట్రిబ్యునల్ ఆదేశాల అనుసరించి చెత్త తొలగింపుపై జిల్లాస్థాయి కమిటీ సమావేశం గురువారం స్థానిక కలెక్టరేట్ లో జరిగింది.ఘన వ్యర్థాలు నిర్వహణ, తొలగింపుపై మునిసిపల్ కమిషనర్లు దృష్టి సారించాలని కలెక్టర్ ఆదేశించారు. పర్యావరణ సమస్యలు తలెత్తకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. చెత్తతో పర్యావరణానికి హాని, అనర్థాలను కలిగించే అంశాలను అధికారులు తక్షణమే పరిష్కరించాలన్నారు. మురుగునీటి నిర్వహణ విషయంలో అధికారులు అలసత్వం ఉండరాదన్నారు. ప్రతి ఇంటి నుంచి చెత్త, ఘన వ్యర్థాల



సేకరణ జరగాలన్నారు. చెత్త, ఘన వ్యర్థాల విభజన నిబంధనలనుసరించి చేపట్టాలన్నారు. ఘన వ్యర్థాలు పర్యావరణానికి హాని కలిగించకుండా ప్రాసెసింగ్ యూనిట్లకు పంపే అంశాలపై అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. చీరాల పట్టణం నుంచి 35.7 టన్నుల చెత్త తొలగింపుపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. సేకరించిన ఘన వ్యర్థాలను జిందాల్ ఫ్యాక్టరీకి పంపేలా ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. ప్రజారోగ్యమే లక్ష్యంతో అధికారులు ప్రణాళికతో పనిచేయాలని సూచించారు. మురుగునీటిని పద్ధతి ప్రకారం పట్టణం నుంచి దిగువ ప్రాంతాలకు మళ్లించడం, బయటకు పంపడం, శుద్ధి చేసే యూనిట్ లను విస్తరింప చేయాలన్నారు. ఈ సమావేశంలో కమిటీ కన్వీనర్ బాపట్ల మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి, కమిటీ సభ్యులైన కాలుష్య నియంత్రణ బోర్డు అధికారులు, ప్రజారోగ్య శాఖ అధికారులు, రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ నారాయణ భట్టు, తదితరులు పాల్గొన్నారు.

# షేక్ షాహిస్తా తరుణం జయంతి సందర్భంగా అన్నదాన కార్యక్రమం



రాయల్ జర్నలిజం (పొన్నూరు), ఫిబ్రవరి 05:
మన పొన్నూరు బ్లడ్ వెల్ఫేర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో బాపట్ల జిల్లా చందోలు పట్టణానికి చెందిన షేక్ షాహిస్తా తరుణం జయంతి సందర్భంగా పొన్నూరులోని విద్యానగర్ వృద్ధాశ్రమంలో ఉంటున్న వృద్ధులకు, బ్రాహ్మణ కోడూరు చైల్డ్ హోమ్ లో ఉన్న చిన్నారులకు గురువారం ఫ్రూట్స్, అన్నదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు తిరుమలశెట్టి ఉమాశంకర్ మాట్లాడుతూ ఈ అన్నదాన కార్యక్రమానికి సహకరించిన షాహిస్తా కుటుంబ సభ్యులుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ప్రతి ఒక్కరూ కూడా మీ ఇళ్ళల్లో జరిగే ఫంక్షన్లకు కానీ వర్ధంతిలకు కానీ మనకి ఉన్న దాంట్లో కొంతైనా పేదవారికి పంచడం ఎంతో పుణ్య కార్యం అని అన్నారు. అన్నదానం, రక్తదానం చేయాలనుకున్న దాతలు 8333089722 ఫోన్ నంబర్‌ను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ ట్రెజరరీ చిలకపాటి సింహాద్రి, షాహిస్తా తండ్రి షేక్ అఖిల్, మిత్రబృందం గాజుల నాగభూషణరావు, సయ్యద్ మెయునుద్దీన్, సయ్యద్ ఆఫీజ్, అద్దీపల్లీ శ్రీనివాసరావు, ప్రతీప్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ భార్గవి హై స్కూల్ నందు హోమియో మెడికల్ క్యాంప్

రాయల్ జర్నలిజం (కర్లపాలెం), ఫిబ్రవరి 05:
ప్రతి ఒక్క విద్యార్థి ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని ప్రముఖ హోమియో వైద్య నిపుణులు ఆనంద్ కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని శ్రీ భార్గవి హై స్కూల్ నందు గురువారం వివేక చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత హోమియో వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఆనంద్ కుమార్ మాట్లాడుతూ చిన్నారులలో వ్యాధి నిరోధక శక్తిని పెంపొందించేందుకు ప్రత్యేకంగా హోమియో మాత్రలను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. విద్యార్థులు విద్యతోపాటుగా ఆరోగ్యం పట్ల తగు జాగ్రత్తలను తీసుకోవాలన్నారు. పౌష్టికాహార లోపం లేకుండా తీసుకోవలసిన పలు జాగ్రత్తలను ఆనంద్ కుమార్ విద్యార్థులకు తెలియజేశారు. అనంతరం విద్యార్థులకు ఉచితంగా వ్యాధి నిరోధక శక్తిని పెంపొందించే హోమియో మాత్రలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సెక్రటరీ కరస్పాండెంట్ పేరాల వెంకట సురేష్ ప్రిన్సిపాల్ లక్ష్మి వివేకా చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు పఠాన్ మహమ్మద్ ఖాన్ ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు సాహితీ, లక్ష్మీ, ప్రసన్న,దివ్య, సత్యవతి, బేబీ,నాగమ్మ,రిజ్వానా, ప్రేమావతి, లతా, నాజియా, చక్రవర్తి, నవీన్, శివప్రసాద్, తదితరులు




పాల్గొన్నారు.

# బియ్యం, నిత్యావసర సరులులు పంపిణీ



రాయల్ జర్నలిజం (చీరాల), ఫిబ్రవరి 05:
కృతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్యాన్సర్ వ్యాధితో బాధ పడుతున్న మహిళ కుటుంబానికి గురువారం నెలకు సరిపడా బియ్యం, నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. చీరాల పట్టణంలోని ఉడ్‌నగర్‌లో నివాసం ఉంటున్న మహిమ ప్రసన్న క్యాన్సర్ కారణంగా ఆర్థికంగా ఇబ్బంది ఉందని కృతి ఫౌండేషన్ ను సహాయం అడగగా వారికి ఒక నెలకి సరిపడా బియ్యం, నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కృతి ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ ఆకురాతి వెంకట అశ్వని, స్టేట్ కో-ఆర్డినేటర్ ఉడత చంద్రశేఖర్, చీరాల కో-ఆర్డినేటర్ మలిపెద్ది వీరబాబు, చీరాల వాలంటీర్ పుష్పసాయి పాల్గొన్నారు

# బాపట్ల సేవా సేతుకు ప్రజల మద్దతు

**పీ-4 స్ఫూర్తితో చేపట్టిన కార్యక్రమానికి విస్తృత స్పందన : జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్**

రాయల్ జర్నలిజం (బాపట్ల),ఫిబ్రవరి 5:
సమాజ సేవకు ముందుకు వచ్చే వారికి బాపట్ల సేవా సేతు ఒక మంచి వేదికగా నిలుస్తోందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ పేర్కొన్నారు. గురువారం బాపట్ల జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని న్యూ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో రిసార్ట్స్ ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో జిల్లాలో బాపట్ల సేవా సేతు ద్వారా చేపడుతున్న వివిధ సేవా కార్యక్రమాల వివరాలను ఆయన వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఝుజూఫ్శ్రీఖ.జూ౯1.ఏశీఏ వెబ్‌సైట్‌లో ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లు, అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలలకు అవసరమైన మౌలిక వసతుల వివరాలను పొందుపరిచినట్లు తెలిపారు. తొలి విడతలో హాస్టళ్లు, అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు




చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు.దాతలు వెబ్‌సైట్ ద్వారా అవసరాలను తెలుసుకొని, ఆన్‌లైన్‌లో గానీ లేదా సంబంధిత అధికారులకు నేరుగా గానీ సహాయం అందించవచ్చని ఆయన స్పష్టం చేశారు. దాతల ద్వారా అందిన వస్తువుల వివరాలు, బిల్లులు, వాటి వినియోగ స్థితి వంటి సమాచారాన్ని పూర్తిగా వెబ్‌సైట్‌లో అప్‌డేట్ చేయనున్నట్లు తెలిపారు. అలాగే ప్రతి మూడు నెలలకు ఒకసారి క్యూఆర్ కోడ్ స్కాన్ ద్వారా వినియోగ వివరాలను నవీకరించనున్నట్లు చెప్పారు.పీ--4 కార్యక్రమ స్ఫూర్తితో ప్రారంభించిన ఈ బాపట్ల సేవా సేతు కార్యక్రమాన్ని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు, దాతలు ముందుకు రావాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో రిసార్ట్స్ ప్రతినిధులు, జిల్లా ప్రొబేషన్ ఎక్సైజ్ అధికారి నరేష్, జి.ఎస్.డబ్ల్యూ. కోఆర్డినేటర్ యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

**- అర్హులైన నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు అందజేత**
**- బాపట శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ**



రాయల్ జర్నలిజం (బాపట్ల), ఫిబ్రవరి 05:
పేదల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం అని బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ తెలిపారు. గురువారం పట్టణంలోని స్థానిక తెదేపా కార్యాలయం నందు నియోజకవర్గంలోని 73 మంది అర్హులైన నిరుపేదలకు రూ 30,60,124/- విలువ చేసే సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలోని పేద ప్రజల ఆరోగ్య భద్రతకు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని అన్నారు. అనారోగ్యంతో బాధపడుతూ భారీ ఖర్చులతో వైద్యం చేయించుకున్న నిరుపేద కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఒక గొప్ప వరమని కొనియాడారు. ఎటువంటి మధ్యవర్తుల ప్రమేయం లేకుండా నేరుగా అర్హులైన నిరుపేదలకు సాయం అందాల ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఆయన తెలిపారు. పేద ప్రజల ఆరోగ్యంపై భరోసా కల్పిస్తూ వారికి మెరుగైన వైద్యం మందేలా చూడటమే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లక్ష్యమని, వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న పేదలకు ముఖ్యమంత్రి అందిస్తున్న ఈ సహాయం ఎంతో ఊరటనిస్తుందని తెలిపారు. న్యూస్ ఫర్ అభివృద్ధికి ప్రజల సంక్షేమానికి తాను ఎప్పుడూ కట్టుబడి ఉంటారని అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు ఉండేలా చూస్తామని, కష్టాల్లో ఉన్న ప్రతి ఒక్కరిని ఆదుకుంటానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. తమకు ఆర్థికంగా అండగా నిలిచిన ముఖ్యమంత్రికి, ప్రత్యేక చొరవ తీసుకొని చెక్కులు త్వరగా అందేలా చూసిన ఎమ్మెల్యే నరేంద్ర వర్మ కు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు గొల్లపల శ్రీనివాసరావు, ఆంధ్ర రాష్ట్ర నాటక డైరెక్టర్ మందపాటి ఆంధ్రయ తెదేపా నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణలో పోలీస్ శాఖలోని ఏఆర్ విభాగం పాత్ర కీలకం



రాయల్ జర్నలిజం (బాపట్ల), ఫిబ్రవరి 05:
శాంతిభద్రతల పరిరక్షణలో ఏఆర్ పోలీస్ విభాగం పాత్ర కీలకమని, వృత్తిపరమైన, వ్యక్తిగత క్రమశిక్షణను పాటిస్తూ పోలీసుశాఖ ప్రతిష్ట మరింత పెరిగేలా సాయుధ బలగాల పనితీరు ఉండాలని జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ తెలిపారు. గురువారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయ పెరేడ్ గ్రౌండ్ నందు జిల్లా సాయుధ పోలీసు బలగాలకు నిర్వహించిన మొబిలైజేషన్ ముగింపు కార్యక్రమంలో జిల్లా ఎస్పీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పరేడ్ పరిశీలన వాహనంలో వెళ్లి పోలీసు బలగాల ప్లటూన్లను పరిశీలించారు. ఆ తర్వాత ప్లటూన్ల నుండి గౌరవ వందనం స్వీకరించారు. పెరేడ్, బ్యాండ్ ప్రదర్శన చక్కగా ప్రదర్శించారని సిబ్బందిని ఎస్పీ అభినందించారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఏఆర్ సిబ్బంది విధుల్లో నైపుణ్యాన్ని పెంపొందించడానికి ప్రతి సంవత్సరం మొబిలైజేషన్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లాలో ఏఆర్ విభాగంలో విధులు నిర్వహిస్తున్న 307 మంది పోలీస్ అధికారులు, సిబ్బందికి జనవరి 19 నుండి 15 రోజుల పాటు ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. ఉద్యోగంలో చేరే ముందు శిక్షణలో నేర్చుకున్న అంశాలను మరోసారి గుర్తుచేసుకుంటూ, వృత్తిపరంగా మరింత సమర్థవంతంగా తీర్చిదిద్దుకోవడానికి ఈ తరగతులు దోహదం చేస్తాయన్నారు. మొబిలైజేషన్ కార్యక్రమంలో ఇన్‌డోర్, అవుట్‌డోర్ క్లాసులు, డిపిఓ అధికారుల ద్వారా సర్వీస్ రూల్స్ వివరించడం, అత్యాధునిక ఆయుధాల వినియోగం గురించి వివరించి ఫైరింగ్ ప్రాక్టీస్ చేయించడం, డ్రిల్, మార్చ్ ఫాస్ట్, మాబ్ కంట్రోల్, వీఐపీ ఎస్కార్ట్స్, పీఎస్‌వో విధులు, బీడీ టీమ్, ప్రిజనర్స్ ఎస్కార్ట్, బందోబస్తు విధులు వంటి కీలక అంశాలపై ప్రత్యేక శిక్షణ ఇవ్వడం జరిగిందని తెలిపారు. సాధారణ బందోబస్తు విధుల నుండి శాంతిభద్రతల సమస్యల పరిరక్షణ వరకు ఏఆర్ సిబ్బంది కీలక పాత్ర పోషిస్తున్నారన్నారు. మారుతున్న కాలానుగుణంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని వృత్తి నైపుణ్యాలను పెంపొందించుకుంటూ విధులు నిర్వహించాలని తెలిపారు. ఎక్కడైనా శాంతిభద్రతల సమస్యలు తలెత్తినప్పుడు వాటిని అదుపు చేయడంలో సాయుధ బలగాల పాత్ర అత్యంత కీలకమన్నారు.పోలీస్ సిబ్బంది సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నామని తెలిపారు. ఇందులో భాగంగానే అక్టోబర్ నెలలో మెగా మెడికల్ క్యాంప్ నిర్వహించి, సిబ్బందితో పాటు వారి కుటుంబ సభ్యులకు ఉచిత వైద్య పరీక్షలు చేయించామన్నారు. అనారోగ్య సమస్యలు ఉన్నట్లు గుర్తించిన వారికి మెరుగైన చికిత్స నిమిత్తం కార్పొరేట్ ఆసుపత్రులకు పంపడం జరిగిందన్నారు. సిబ్బంది సమస్యల పరిష్కారం కోసం ఎస్పీ సంపర్క్ , పోలీస్ సహచర ఓపెన్ హౌస్ వంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. ప్రతి శుక్రవారం సాయంత్రం 3 నుండి 5 గంటల వరకు నిర్వహించే ఎస్పీ సంపర్క్ కార్యక్రమంలో సిబ్బంది వారికి ఉన్న శాఖాపరమైన సమస్యలను నేరుగా కాల్ చేసి తెలుపవచ్చునన్నారు. ప్రతి నెల రెండవ శనివారం సాయంత్రం 4 నుండి 5 గంటల మధ్య పోలీస్ సహచర ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. సిబ్బంది స్వయంగా వచ్చి వారి వృత్తిపరమైన సమస్యలను నేరుగా తెలుపవచ్చునన్నారు. సిబ్బందికి ఎవరికి ఏ సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకువస్తే వెంటనే సత్వరం పరిష్కరించడానికి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అలాగే సిబ్బందికి సబ్సిడీ ధరలకే నిత్యావసర సరుకులు, వస్తువులు అందించేందుకు బాపట్లలో త్వరలోనే పోలీస్ వెల్ఫేర్ క్యాంటీన్‌ను అందుబాటులోకి తీసుకువస్తామన్నారు.మారుతున్న కాలానికి అనుగుణంగా వృత్తి నైపుణ్యాలను పెంచుకోవడంతో పాటు ఆరోగ్యం పట్ల అధిక ప్రాధాన్యత ఇవ్వాలని సిబ్బందికి సూచించారు. క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తూ జిల్లా ఏఆర్ విభాగానికి, పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే సిబ్బంది ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ప్రజలకు అవగాహన కల్పించే మనమే ముందుగా హెల్మెట్ ధరించి సమాజానికి ఆదర్శంగా నిలవాలని సూచించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన అధికారులు, సిబ్బందిని, పరేడ్ కమాండర్ అడ్మిన్ ఆర్ఐ షేక్ మౌలుద్దీన్ లను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల ఇంచార్జ్ డీఎస్పీ (సీసీఎస్ డీఎస్పీ) పి. జగదీష్ నాయక్, పట్టణ సీఐ రాంబాబు, జిల్లాలోని సీఐలు, ఏఆర్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# మతాల మధ్య చిచ్చు పెడుతున్న జగన్మోహన్ రెడ్డి

రాయల్ జర్నలిజం (బాపట్ల), ఫిబ్రవరి 05:
మతాల మధ్య చిచ్చుపెట్టి, ఆంధ్ర రాష్ట్రంలో అరాచకాలు సృష్టించాలని వైసీపీ ప్రభుత్వం చూస్తుందని బాపట్ల నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ ఆరోపించారు. గురువారం ఆయన ఒక పత్రిక ప్రకటన సమావేశంలో మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమలతో కూడిన పరిపాలన కూటమి ప్రభుత్వం అందిస్తుంటే అది చూసి ఓర్వలేక గతంలో తమ చేసిన ఘోరాలు బయటకు వస్తుంటే జగన్మోహన్ రెడ్డి భయపడి తప్పుడు రాజకీయాలకు సిద్ధపడుతున్నాడు అన్నారు. తిరుమల లడ్డులో కల్తీ నెయ్యి వాడేరు అనేది ముమ్మాటికి వాస్తవం అన్నారు. సీట్ నివేదిక స్పష్టంగా చెబుతున్నప్పటికీ వైసీపీ నాయకులు దానిని దాటవేస్తూ కుల రాజకీయాలు చేస్తున్నారని అన్నారు. కూటమి ప్రభుత్వం దోషులను చట్టం ముందు దోషులుగా నిలబెడుతుంది అనే భయంతో జగన్మోహన్ రెడ్డి డైవర్ట్ చేసేందుకు అమ్మంటే రాంబాబును ఒక పావులాగా వాడుకుంటున్నారు అన్నారు. ప్రజలకు వాస్తవాలు తెలియజేసేలా ఒక ఫ్లెక్సీ వేయగానే గగ్గోలు పెడుతూ రాష్ట్రంలో ఇంత అరాచకాలు సృష్టించాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు. వైసిపి ప్రభుత్వ హయాంలో సిద్ధం సభల్లో చంద్రబాబు పవన్ కళ్యాణ్ పోలిన బొమ్మలు పెట్టి వాటిని వైసిపి గంజాయి బ్యాచ్ తో కొట్టించే కాళ్లతో తన్నించినప్పుడు ఏమైంది వారి సంస్కారం. వారి విలువలు అప్పుడు గుర్తుకు రాలేదా? అప్పుడు రాక్షసానందం ఆనందం పొంది ఇప్పుడు రాష్ట్రంలో అల్లర్లు సృష్టించాలని చూస్తున్నారన్నారు. అమ్మంటి రాంబాబు తిట్టిన బూతులు, బూతులు కాదంటూ జగన్మోహన్ రెడ్డి సర్టిఫికెట్ ఇస్తున్నాడు అంటే జగన్మోహన్ రెడ్డి మానసికంగా ఎంత దిగజారి పోయాడు అని అర్థమవుతుందన్నాడు. లండన్ మందులు కూడా అతనికి పనిచేయడం లేదని ఎద్దేవ చేశారు. ఎర్రగడ్డ హాస్పిటల్ కి వెళ్లి మందులు తెచ్చుకోవాల్సిన సమయం ఆసన్నమైంది అన్నారు. అంతేకాకుండా గత మాజీ ముఖ్యమంత్రి కి బూతులంటే మహా ఇష్టం. అదే పవిత్ర వాక్యాలు మాదిరిగా వినిపిస్తాయి. అమ్మంటి రాంబాబు



కొడాలి నాని జోగి రమేష్ వంశీ పేరుని నాని వారు వాడే బూతు పదాలు ఆయన చెవికి వినసొంపుగా ఉంటాయి అన్నారు. అందుకే వారికి మంత్రి పదవులు ఇచ్చి బూతులు మాట్లాడిస్తారు అన్నారు. జగన్మోహన్ రెడ్డి దిగజారుడుతనం ఏ స్థాయిలో ఉంటుందంటే తన సొంత చెల్లెలు పసుపు చీర ధరిస్తే కూడా ఓర్చుకోలేక అవాకులు చవాకులు మాట్లాడించి అతని రోత మీడియాలో పనికిమాలిన రాతలు రాయించాడన్నారు. అలాంటి నీచ మనస్తత్వం ఉన్న వ్యక్తికి సభ్య సమాజంలో తిరిగితే అర్హత ఉండదన్నారు. అంబటి రాంబాబుని కాపు టైగర్ అని పొగిడి కాపు సామాజిక వర్గాన్ని తీవ్రంగా అవమానించారన్నారు. కాపు గల ప్రతిష్టను నిలబెట్టే పని ఒకటైన రాంబాబు చేశాడా? అని ఈ సందర్భంగా ఆయన ప్రశ్నించారు. రాంబాబు కాపులను తాగుబోతులు తిరుగుబోతులంటూ తిట్టినవాడు కాపు టైగర్ ఎలా అయ్యాడు అని తెలియజేయాలన్నారు. మీరు అనుకుంటున్నా టైగర్ కి చెప్పులతో సన్మానం చేసే రోజులు దగ్గర పడ్డాయన్నారు. జగన్మోహన్ రెడ్డి ఆంధ్ర రాష్ట్రానికి వీకెండ్ పొలిటిషియన్ అన్నారు. బెంగళూరు ప్యాలెస్ లో ఉంటూ రాష్ట్ర ప్రజల గురించి వారు అభివృద్ధి సంక్షేమం గురించి ఆలోచించే బాధ్యత లేదని అటువంటి నాయకులను ఆంధ్ర రాష్ట్ర ప్రజలు మరోసారి నమ్మరని అన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రజలపై బాధ్యత ఉంటే అసెంబ్లీ సమావేశాలకు వచ్చి తిరుపతి లడ్డు గురించి చర్చించాలన్నారు. అసెంబ్లీకి వెళ్లకుండా ఉన్న జగన్మోహన్ రెడ్డి క్రికెట్ టీం కి ఎమ్మెల్యే జీతాలు ఎందుకు? ప్రోటోకాల్స్ ఎందుకు? అని ప్రశ్నించారు. జగన్మోహన్ రెడ్డి అరాచకంతో ముందుకు వెళ్లాలని అనుకుంటే కచ్చితంగా అడ్డుకుంటామని ఆయన మాదిరి ఆటవిక పాలన చేయడం మా కోటమే ప్రభుత్వానికి తెలియదని మా ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా కొనసాగుతుందన్నారు.

## గ్రూప్-1 ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు బిగ్ రిలీఫ్.. హైకోర్టు కీలక తీర్పు




హైదరాబాద్:తెలంగాణలో గ్రూప్-1 ఉద్యోగాలకు ఎంపికైన 562మంది అభ్యర్థులకు బిగ్ రిలీఫ్ లభించింది. ఫలితాలపై తెలంగాణ హైకోర్టు తుది తీర్పును వెలువరించింది. గతంలో మెరిట్ లిస్టును రద్దు చేసి మెయిన్స్ పేపర్స్ మళ్లీ మూల్యాంకనం చేయాలన్న సింగిల్ జడ్జి ఉత్తర్వులను సీజే నేతృత్వంలోని డివిజన్ బెంచ్ ధర్మాసనం రద్దు చేసింది.తెలంగాణలో గ్రూప్-1 ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు బిగ్ రిలీఫ్. గ్రూప్-1 ఉద్యోగాలపై గత కొంతకాలంగా కొనసాగుతోన్న ఉత్కంఠకు ఎట్టకేలకు తెరపడింది. ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు భారీ ఊరటనిస్తూ తెలంగాణ హైకోర్టు కీలక తీర్పును వెలువరించింది. గ్రూప్-1 నియామకాలపై గతంలో హైకోర్టు సింగిల్ బెంచ్ విధించిన స్టేను సీజే నేతృత్వంలోని డివిజన్ బెంచ్ కొట్టివేసింది. ఈ పిటిషన్ విచారణ సందర్భంగా ఇరు పక్షాల వాదనలు విన్న కోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. టీజీపీఎస్సీ నిర్వహించిన గ్రూప్-1 నియామకాలు సక్రమమేనని తెలిపింది. పరీక్ష పారదర్శకంగానే జరిగిందని తేల్చి చెప్పింది. గ్రూప్-1 పరీక్షలు నిర్వహణ, ఉద్యోగస్తుల ఎంపికలో అవకతవకలు జరిగినట్లుగా ఎలాంటి ఆధారాలు లభించలేదని స్పష్టం చేసింది.కాగా, గ్రూప్-1 పరీక్షల నిర్వహణ, మూల్యాంకనం, బయోమెట్రిక్ నిబంధనల అమలులో లోపాలు ఉన్నాయంటూ పరీక్ష రాసిన పలువురు అభ్యర్థులు గతంలో హైకోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే. దీనిపై గతంలోనే విచారణ జరిపిన సింగిల్ హైకోర్టు బెంచ్ ధర్మాసనం గ్రూప్-1 ఫలితాలను రద్దు చేస్తూ అప్పట్లో సంచలన తీర్పునిచ్చింది. అంతేకాకుండా.. గ్రూప్స్ రాసిన అభ్యర్థుల జవాబు పత్రాలను తిరిగి మూల్యాంకనం చేయాలని ఆదేశించింది. అవసరమైతే పరీక్షను మళ్లీ నిర్వహించాలని ఆదేశిస్తూ గ్రూప్-1 నియామకాలపై స్టే విధించింది. ఈ తీర్పు అప్పట్లో సంచలనం సృష్టించింది.దీంతో అప్పటికే ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులు, తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ( ౧ఉరాజ ) సింగిల్ బెంచ్ తీర్పును సవాల్ చేశారు. హైకోర్టు డివిజన్ బెంచ్‌లో అప్పీల్ చేశారు. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి నేతృత్వంలోని డివిజన్ బెంచ్ సింగిల్ బెంచ్ ఇచ్చిన స్టేను ఎత్తివేసింది. ఈ మేరకు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో ప్రభుత్వం వెంటనే ఎంపికైన 562 మంది అభ్యర్థులకు నియామక పత్రాలను కూడా అందజేసింది. అయితే, ఈ నియామకాలు కోర్టు ఇచ్చే తుది తీర్పునకు లోబడి ఉంటాయని హైకోర్టు ధర్మాసనం అప్పుడే స్పష్టం చేసింది. అయితే తాజాగా ఇవాళ వెలువడిన తుది తీర్పుతో 562 మంది గ్రూప్-1 అభ్యర్థులకు లైన్ క్లియర్ అయింది. త్వరలోనే వీరు ట్రైనింగ్, ఉద్యోగ బాధ్యతల్లో చేరనున్నారు.

## ఏపీ ప్రభుత్వం శుభవార్త.. వారందరికి ప్రభుత్వ ఉద్యోగాలు, మంత్రి కీలక ఆదేశాలు

అమరావతి : ఏపీ మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి బ్యాక్‌లాగ్ పోస్టులపై కీలక ఆదేశాలు జారీ చేసింది. మార్చిలోగా ఖాళీగా ఉన్న దివ్యాంగ బ్యాక్‌లాగ్ ఉద్యోగాలను భర్తీ చేయాలని ఆదేశించారు. అలాగే దివ్యాంగులకు బైక్‌ల పంపిణీకి సంబంధించి లబ్ధిదారుల ఎంపికపై ఫోకస్ పెట్టాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా వయోవృద్ధులకు సహాయ పరికరాలు కూడా పంపిణీ చేయాలని సూచించారు. గురుకులాలలో 100శాతం ఉత్తీర్ణతపై ఫోకస్ పెట్టాలని మంత్రి సూచించారు.ఆంధ్రప్రదేశ్‌లో బ్యాక్‌లాగ్ పోస్టులపై దివ్యాంగ, వృద్ధుల సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి కీలక ఆదేశాలు జారీ చేశారు. మార్చి లోపు రాష్ట్రవ్యాప్తంగా ఖాళీగా ఉన్న దివ్యాంగ బ్యాక్‌లాగ్ పోస్టుల్ని భర్తీ చేయాలని అధికారుల్ని ఆదేశించారు. అంతేకాదు దివ్యాంగులకు అందజేసే మూడు చక్రాల వాహనాల (రెట్రోఫిటెడ్ వాహనాలు) పంపిణీకి సంబంధించి లబ్ధిదారుల ఎంపికను వేగంగా పూర్తి చేయాలని సూచించారు. మంత్రి అమరావతిలో సచివాలయంలో అధికారులతో కీలక సమీక్ష చేశారు. దివ్యాంగుల స్కూల్స్‌లో అడ్మిషన్లు పెంచాలని.. మొత్తం సీట్లు భర్తీ చేయాలన్నారు. ఒకవేళ ఆ స్కూళ్లలో ఏవైనా రిపేర్లలకు సంబంధించిన పనులు ఉంటే.. వెంటనే పూర్తి చేయాలన్నారు. ఆర్వో ప్లాంట్లకు సంబంధించి స్థానికంగా ఉండే ప్రజాప్రతినిధుల సాయం తీసుకోవాలని.. మెనూ పక్కాగా అమలు చేయాలని సూచించారు. వీలైనంత ఎక్కువమంది వయోవృద్ధులకు సహాయ పరికరాలు పంపిణీ చేసేలా చర్యలు తీసుకోవాలని సూచనలు చేశారు.డా బీఆర్ అంబేద్కర్ గురుకులాల్లో పదో తరగతి, ఇంటర్ పబ్లిక్ పరీక్షల్లో విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించేలా సిబ్బంది కృషి చేయాలన్నారు మంత్రి స్వామి. అలాగే గురుకులాల్లో 2026-2027 విద్యా సంవత్సరంలో 100 శాతం ప్రవేశాలు ఉండాలన్నారు. మంత్రి స్వామి రాష్ట్రవ్యాప్తంగా డీసీవోలు, ప్రిన్సిపాళ్లలో జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష చేశారు. టెన్త్, ఇంటర్ ఫలితాల్లో మంచి ఉత్తీర్ణత సాధించాలని.. ఉత్తీర్ణత శాతం పెంచితే డీసీవోలు, ప్రిన్సిపాళ్లను ఘనంగా సన్మానిస్తామన్నారు. ఒకవేళ ఉత్తీర్ణతశాతం తగ్గితే మెమోలు జారీ చేస్తాము అన్నారు. గురుకులాల్లో ప్రవేశాలకు సంబంధించి ప్రచారం కల్పించేందుకు ప్రభుత్వ ఆఫీసులు, స్వర్ణ గ్రామం, స్వర్ణ వార్డు కార్యాలయాల దగ్గర ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలన్నారు.స్వర్ణ గ్రామ, వార్డు సిబ్బంది ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని మంత్రి శ్రీబాల వీరాంజనేయస్వామి



సూచించారు. ప్రజల్లో సంతృప్తి శాతం పెంపే లక్ష్యంగా సిబ్బంది పని చేయాలన్నారు. మంత్రి ఉద్యోగుల రేషనలైజేషన్, ప్రమోషన్లు, మూడంచెల వ్యవస్థపై సమీక్ష నిర్వహించారు.ఉద్యోగులకు పదోన్నతులకు సంబంధించి అవసరమైన చర్యలు తీసుకోవాలని.. స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు సిబ్బంది పనితీరుపైనా ప్రజల నుంచి అభిప్రాయాలు సేకరిస్తున్నామన్నారు మంత్రి స్వామి.


## ఏఎస్ఐ కె.వెంకటరమణ గుండెపోటుతో మృతి

రాయల్ జర్నలిజం (బాపట్ల), ఫిబ్రవరి 05:
బాపట్ల పట్టణ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న కె. వెంకటరమణ మృతి పట్ల జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ప్రగాఢ సంతాపం తెలిపారు. బాపట్ల పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఏఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న కె. వెంకటరమణ (57 సం.లు) ఫిబ్రవరి 4వ తేదీ రాత్రి 10 గంటల సమయంలో తెనాలిలోని హరిత హాస్పిటల్ నందు గుండెపోటుతో మృతి చెందారు. ఆయన పార్థివ దేహాన్ని ఫిబ్రవరి 5వ తేదీ గురువారం పొన్నూరు మండలం గాయంవారి పాలెం లోని వారి స్వగృహం నందు ఉంచగా, బాపట్ల సబ్ డివిజన్ ఇన్‌చార్జ్ డిఎస్పీ (సిసిఎస్ డిఎస్పీ) పి. జగదీష్ నాయక్, బాపట్ల పట్టణ ఇన్‌స్పెక్టర్ ఆర్. రాంబాబు, ఇతర పోలీసు అధికారులు, సహ ఉద్యోగులు పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు . వెంకటరమణ 1990 సంవత్సరంలో కానిస్టేబుల్‌గా పోలీస్ శాఖలోకి ప్రవేశించి ఉమ్మడి గుంటూరు జిల్లాలో అనేక పోలీస్ స్టేషన్లలో విధులు నిర్వహించి ఏఎస్ఐగా పదోన్నతి పొంది ప్రస్తుతం బాపట్ల పట్టణ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తూ అకాలంగా స్వర్గస్తులైనారు.ఏఎస్ఐ వెంకటరమణ మృతి పట్ల జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ ప్రగాఢ సంతాపం తెలియజేశారు. పోలీస్ యూనిఫామ్ ధరించిన ప్రతి వ్యక్తిదీ ఒకటే కుటుంబమని, ఏఎస్ఐ



అస్మాత్తుగా మరణించడం కుటుంబ సభ్యులలోని వ్యక్తిని కోల్పోవడమేనని తెలిపారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన కుటుంబానికి పోలీస్ శాఖ అండగా ఉంటుందని, శాఖాపరంగా కుటుంబానికి రావాల్సిన అన్ని రకాల పరిహారాలు, రాయితీలు సకాలంలో అందించడానికి కృషి చేస్తామని తెలిపారు.
తీవ్ర శోకసంద్రంలో ఉన్న వెంకటరమణ కుటుంబ సభ్యులను పరామర్శించి, దగ్గరుండి పోలీస్ శాఖ అధికార లాంఛనాలతో పార్థివ దేహానికి అంత్యక్రియలు నిర్వహించాలని డిఎస్పీ జగదీష్ నాయక్ ని, బాపట్ల పట్టణ ఇన్‌స్పెక్టర్ రాంబాబును ఎస్పీ ఆదేశించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఏఎస్ఐ పార్థివ దేహానికి పోలీస్ అధికారులు పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. మట్టి ఖర్చుల నిమిత్తం రూ లక్ష నగదును కుటుంబ సభ్యులకు అందజేశారు. అనంతరం గాయంవారి పాలెం సమీపంలో గల స్మశాన వాటికలో పోలీస్ శాఖ అధికార లాంఛనాలతో ఏఎస్ఐ పార్థివ దేహానికి అంత్యక్రియలు నిర్వహించారు.

## ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలపై అసెంబ్లీలో చర్చిస్తా



రాయల్ జర్నలిజం (బాపట్ల), ఫిబ్రవరి 05:
ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కె .ఆర్.సూర్యనారాయణ ఆదేశాల మేరకు గురువారం బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు ను కలిసి వినతి పత్రం సమర్పించారు. త్వరలో జరగబోయే బడ్జెట్ సమావేశంలో ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక పెన్షనర్ల కు రావలసిన బకాయిలపై ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు సానుకూలంగా స్పందించి తప్పకుండా అసెంబ్లీ సమావేశంలో మాట్లాడుతానని భరోసా ఇచ్చారు. ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పై అసెంబ్లీలో ప్రస్తావించటంతో పాటు, మంత్రుల దృష్టికి తీసుకువెళ్లి సమస్యను పరిష్కార దిశగా తన వంతు కృషి చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా అధ్యక్షులు కే రోశయ్య, కార్యదర్శి పసుమర్తి శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు సుబ్బారావు, రాష్ట్ర మహిళ విభాగము సహాయ అధ్యక్షులు పద్మావతి, బాపట్ల జిల్లా వైస్ ప్రెసిడెంట్ సుబ్బారావు, రమణమ్మ, మారుతి ప్రసాదు, ఎం. రవిబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ పర్యటనకు వస్తున్న బిల్‌గేట్స్.. ఆ రోజే ఫిక్స్, ఎందుకు వస్తున్నారంటే!

అమరావతి : మైక్రోసాఫ్ట్ అధినేత బిల్‌గేట్స్ ఆంధ్రప్రదేశ్ పర్యటను ఫిక్స్ అయ్యింది. ఆయన ఈ నెల 18న రాష్ట్రానికి వస్తున్నారని ప్రచారం జరిగింది.. అయితే ఆయన రెండు రోజులు ముందుగానే ఈ నెల 16న వస్తున్నట్లు చెబుతున్నారు. ఆయన ముఖ్యమంత్రి చంద్రబాబుతో సమావేశం అవుతారు. పలు కీలక అంశాలపై చర్చిస్తారు. బిల్ గేట్స్, మెలిండా గేట్స్ ఫౌండేషన్‌తో ఓ కీలక ఒప్పందం చేసుకోబోతున్నారు.ఈ నెల 16న మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్ ఆంధ్రప్రదేశ్‌కు రాబోతున్నారు. బిల్ గేట్స్ ఈ నెల 18న వస్తారని భావించారు.. అయితే రెండు రోజులు ముందుగానే రాష్ట్రానికి వస్తున్నారు. బిల్ గేట్స్ ముఖ్యమంత్రి చంద్రబాబుతో సమావేశం అవుతారు.. పలు కీలక అంశాలపై సమీక్ష ఉంటుందని చెబుతున్నారు. ప్రధానంగా రాష్ట్రంలో విద్య, వ్యవసాయం, ఆరోగ్య సంరక్షణకు సంబంధించి ఏఐ టెక్నాలజీని అందించేందుకు ఏపీ ప్రభుత్వంతో బిల్ గేట్స్ , మెలిండా గేట్స్ ఫౌండేషన్ ఒప్పందం చేసుకోనుంది. ఆయా రంగాల్లో మెరుగైన ఫలితాల కోసం ఈ ఒప్పందం చేసుకోబోతున్నారు.మెలిండా గేట్స్ ఫౌండేషన్, ఏపీ ప్రభుత్వం ఈ ప్రాజెక్టును అత్యుత్తమ సాంకేతికత ద్వారా ఆరోగ్య అంశాలను పర్యవేక్షించేలా చేపట్టారు. రాష్ట్రంలో డిజిటల్ హెల్త్ రికార్డులను బిల్ గేట్స్ ఫౌండేషన్ సహకారంతో తయారు చేయనున్నారు. ఏపీ ప్రభుత్వం ఇప్పటికే చిత్తూరు జిల్లాలో సంజీవని ప్రాజెక్టును అమలు చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ అంశాలన్నిటిపై బిల్ గేట్స్ చంద్రబాబుతో జరిగే సమావేశంలో చర్చించే అవకాశం ఉందని తెలుస్తోంది. అలాగే మైక్రోసాఫ్ట్ ఏపీ ప్రభుత్వం ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ అమరావతి క్వాంటమ్ వ్యాలీలో పెట్టుబడులపై స్పష్టత వస్తుందని చెబుతున్నారు. అలాగే ఢిల్లీలో ఈ నెల 19న జరగనున్న ఏఐ సమిట్‌లో కూడా బిల్ గేట్స్ పాల్గొంటారు. ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా ఈ సదస్సుకు వెళుతున్నారు. అయితే బిల్ గేట్స్ ఏపీలో ఒక్క రోజు పర్యటనతో సరిపెడతారా?.. రెండు రోజులు ఉంటారా అన్నది క్లారిటీ రావాల్సి ఉంది అంటున్నారు.మరోవైపు ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో ప్రభుత్వం ఏర్పాటు చేయనున్న క్వాంటమ్ వ్యాలీకి సంబంధించి కీలక ముందడుగు పడింది. అమరావతి క్వాంటమ్ వ్యాలీ ఐకానిక్ భవన నిర్మాణానికి



సంబంధించి ఈ నెల7న ముఖ్యమంత్రి చంద్రబాబు శంకుస్థాపన చేయనున్నారు. ఉద్దండరాయు నిపాలెంలో ఈ నెల 7న సాయంత్రం 4 గంటలకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలుస్తోంది. వాస్తవానికి ఈ నెల 6న ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలని భావించారు. కానీ కొన్ని కారణాలతో ఈ నెల 7న ఫిక్స్ చేశారు.

# పాతబస్తీలో మెట్రో విస్తరణ.. హైదరాబాద్ మెట్రోకు హైకోర్టు ఆదేశాలు




హైదరాబాద్: హైదరాబాద్ మెట్రో రెండో దశ విస్తరణకు మార్గం సుగమం అవుతున్న వేళ.. హైకోర్టు రంగంలోకి దిగింది. పాతబస్తీలో మెట్రో విస్తరణకు సంబంధించి.. హైదరాబాద్ మెట్రోకు కీలక ఆదేశాలు జారీ చేసింది. పాతబస్తీలో ఉన్న వారసత్వ కట్టడాల పరిరక్షణకు సంబంధించి ప్రశ్నలు లేవనెత్తింది. వాటిని సంరక్షించేందుకు ఏర్పాటు చేసిన కమిటీ సహా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో చేసుకున్న ఒప్పందాలతో అఫిడవిట్ దాఖలు చేయాలని ఆదేశించింది. హైదరాబాద్ నగర ప్రజల ట్రాఫిక్ కష్టాలు తీర్చేందుకు మెట్రో విస్తరణను చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం ఎప్పటి నుంచో ప్రయత్నాలు ముమ్మరం చేసింది. ఇప్పటికే ఈ హైదరాబాద్ మెట్రో ఫేజ్-2కు సంబంధించి పాలనాపరమైన అనుమతులకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడమే కాకుండా.. ప్రాజెక్టు డీపీఆర్‌ను కేంద్రానికి పంపింది. అయితే పాతబస్తీలో మెట్రో విస్తరణకు మొదటి నుంచి అడ్డంకులు తలెత్తుతూనే ఉన్నాయి. ఓల్డ్ సిటీలో ఉన్న పురాతన వారసత్వ కట్టడాలను పరిరక్షించాలని ఇప్పటికే పలువురు తెలంగాణ హైకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యాలు దాఖలు చేసిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే తాజాగా కోర్టు హైదరాబాద్ మెట్రో రైల్ కార్పొరేషన్‌కు కీలక ఆదేశాలు జారీ చేసింది. పాతబస్తీలో మెట్రో విస్తరణకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వాలతో జరిగిన ఒప్పందాలపై అఫిడవిట్ దాఖలు చేయాలని హైదరాబాద్ మెట్రో నిర్మాణ సంస్థను హైకోర్టు ఆదేశించింది. ఇందుకోసం మూడు వారాల గడువు ఇచ్చింది. ఆ అఫిడవిట్‌లో పాతబస్తీలో ఉన్న వారసత్వ కట్టడాల సంరక్షణ కమిటీ ఏర్పాటుకు సంబంధించిన అంశాలను కూడా చేర్చాలని తెలిపింది. పాతబస్తీలో మెట్రో విస్తరణ చేయడం వల్ల అక్కడ ఉన్న చారిత్రక పురాతన కట్టడాలు దెబ్బతింటున్నాయని యాక్ట్ అనే స్వచ్ఛంద సంస్థ దాఖలు చేసిన పిల్‌పై తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి నేతృత్వంలోని ధర్మాసనం తాజాగా మరోసారి విచారణ చేపట్టింది. ఇక హైదరాబాద్ మెట్రో నిర్మాణ సంస్థ తరఫున అదనపు అడ్వొకేట్ జనరల్ (ఏఏజీ) ఇమ్రాన్ ఖాన్ వాదనలు వినిపించారు. మెట్రో విస్తరణకు సంబంధించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఓల్డ్ సిటీలో మెట్రో విస్తరణ కోసం కేవలం 3 పురాతన కట్టడాలను కూల్చివేయాల్సి ఉంటుందని కోర్టుకు విన్నవించారు. దాని కోసం ఇప్పటికే సంబంధిత శాఖకు దరఖాస్తు చేసిన విషయాన్ని తెలిపారు. ప్రస్తుతం పాతబస్తీలో నిర్మించనున్న మెట్రో నిర్మాణం కోసం.. ఆస్తులను స్వాధీనం చేసుకునే ప్రక్రియ కొనసాగుతున్నట్లు వెల్లడించారు. నిబంధనల ప్రకారమే అక్కడ ఉన్న వారిని ఖాళీ చేయిస్తామని కోర్టుకు తెలిపారు. అయితే పాతబస్తీ మెట్రో విస్తరణకు సంబంధించి ఇప్పటిదాకా వారసత్వ కట్టడాల సంరక్షణ కమిటీని ఏర్పాటు చేయలేదని పిటిషనర్ తరఫు లాయర్ రామారావు కోర్టుకు వెల్లడించారు. దానిపై స్పందించిన ఏఏజీ ఇమ్రాన్ ఖాన్.. కమిటీ ఏర్పాటు ప్రక్రియ కొనసాగుతున్నట్లు సమాధానం ఇచ్చారు. రెండు వైపులా వాదనలు విన్న హైకోర్టు సీజే బెంచ్.. మెట్రో నిర్మాణంపై అఫిడవిట్ దాఖలు చేయాలని మెట్రో నిర్మాణ సంస్థను ఆదేశించింది. ఈ కేసులో తదుపరి విచారణను వాయిదా వేసింది.

# హైడ్రా కీలక నిర్ణయం.. ఇక నుంచి ప్రతీ శనివారం ప్రత్యేక కార్యక్రమం



హైదరాబాద్: హైదరాబాద్‌లో ఆక్రమణలపై ఉక్కుపాదం మోపుతున్న హైడ్రా.. మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఇక నుంచి ప్రతీ శనివారం రోజున ఫోన్ ఇన్ కార్యక్రమం నిర్వహించనుంది. హైదరాబాద్ నగర ప్రజలు.. తమ ఫిర్యాదులు చేసేందుకు ఈ ఫోన్ ఇన్ కార్యక్రమంలో పాల్గొనాలని హైడ్రా సూచించింది. గతంలో ఇచ్చిన ఫిర్యాదులు పరిష్కారం కాకపోయినా.. ఫోన్ ఇన్‌లో ఫిర్యాదు చేయవచ్చని తేల్చి చెప్పింది. ఇప్పటికే ప్రతీ సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని హైడ్రా చేపడుతోంది. తెలంగాణలో రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత.. హైదరాబాద్ మహా నగరంలో చెరువులు, కుంటలు, ప్రభుత్వ భూములను ఆక్రమించి చేపట్టిన నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకుంటోంది. ఈ క్రమంలో ఆక్రమణల్లో నిర్మించిన నిర్మాణాలను బుల్డోజర్లతో నేలమట్టం చేస్తోంది. ఇందుకోసం ప్రత్యేకంగా హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్ ప్రొటెక్షన్ ఏజెన్సీ ( హైడ్రా)ను ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. ఈ హైడ్రా కమిషనర్‌గా ఏవీ రంగనాథ్‌ను నియమించడంతోపాటు హైదరాబాద్‌లో హైడ్రా పోలీస్ స్టేషన్‌ను కూడా ఏర్పాటు చేసింది. ఇక ఆక్రమణలపై బుల్డోజర్లను పంపుతున్న హైడ్రా.. పలు కార్యక్రమాలను చేపడుతోంది. ఇప్పటివరకు ప్రతీ సోమవారం రోజున ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న హైడ్రా ఇప్పుడు మరో కార్యక్రమానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇక నుంచి ప్రతీ శనివారం రోజున ఫోన్ ఇన్ కార్యక్రమాన్ని ప్రారంభించాలని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ నిర్ణయించారు. ఈ శనివారం (ఫిబ్రవరి 7వ తేదీ) నుంచే మొదలుపెట్టాలని నిర్ణయించుకున్నట్లు బుధవారం రోజున హైడ్రా ఒక ప్రకటనలో వెల్లడించింది. సెలవు రోజులు కాకుండా ప్రతీ శనివారం రోజున మధ్యాహ్నం 12 గంటల నుంచి 1 గంటల వరకు ఒక గంట పాటు ఈ ఫోన్ ఇన్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు స్పష్టం చేసింది. హైదరాబాద్ ఔటర్ రింగు రోడ్ పరిధిలో ఉన్న నగర ప్రజలు ఫోన్ చేసి తమ ఫిర్యాదులు నేరుగా హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్‌కు చేయవచ్చని తెలిపింది. ఇందుకోసం 040-29565750, 040-29565759 రెండు ఫోన్ నంబర్లను ఏర్పాటు చేసింది. హైడ్రా పరిధిలో ఉన్న చెరువులు, రోడ్లు, పార్కులు, ప్రభుత్వ స్థలాలు, చెరువుల్లో మట్టి పోసి పూడ్చడం వంటి ఘటనలపై నేరుగా ఈ నంబర్లకు ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చనని హైడ్రా కమిషనర్ వెల్లడించారు. అంతేకాకుండా గతంలో హైడ్రాకు చేసిన ఫిర్యాదులు ఏవైనా ఇప్పటివరకు పరిష్కారం కాకపోతే వాటి గురించి కూడా ఫిర్యాదు చేయవచ్చని పేర్కొన్నారు. మరోవైపు.. వేసవి కాలం రానున్న వేళ.. హైడ్రా నగరవాసులకు కీలక సూచనలు చేసింది. నగరంలో అగ్ని ప్రమాదాల నివారణకు ఇప్పటికే హైడ్రా పలు అవగాహన కార్యక్రమాలను నిర్వహించింది. హైదరాబాద్ వ్యాప్తంగా సంబంధిత శాఖలతో కలిసి హైడ్రా మాక్ డ్రిల్స్ చేపట్టింది. ఎక్కడైనా అగ్ని ప్రమాదం జరగడానికి ఆస్కారం ఉన్నా.. ఎవరైనా ఫైర్ నిబంధనలు ఉల్లంఘించినా హైడ్రా కంట్రోల్ రూమ్ 9000113667 నంబర్‌కు ఫోన్ చేసి సమాచారం అందించాలని సూచించింది. ఫొటోలు, వీడియోలతోపాటు కచ్చితమైన లొకేషన్‌ను అందించాలని వెల్లడించింది.

# కొత్త విద్యుత్ కనెక్షన్ తీసుకునేవారికి బిగ్ అలర్ట్.. పూర్తిగా ఆన్‌లైన్‌లోనే, కొత్త మార్గదర్శకాలు జారీ



హైదరాబాద్: కొత్తగా విద్యుత్ కనెక్షన్లు తీసుకునే వారికి తెలంగాణ ప్రభుత్వం కొత్త మార్గదర్శకాలు జారీ చేసింది. దీంతో కొత్త కనెక్షన్ల విషయంలో భారీ మార్పులు చోటు చేసుకోనున్నాయి. ఈ కొత్త మార్గదర్శకాలు గురువారం నుంచి అమలు కానున్నాయి. గతంలో కొత్త కనెక్షన్లకు దూరాన్ని బట్టి.. కొంత ఫీజు వసూలు చేస్తుండగా.. ఇక నుంచి ఫిక్స్‌డ్ ఛార్జీలను వసూలు చేయనున్నారు. తెలంగాణలో గురువారం (ఫిబ్రవరి 5వ తేదీ) నుంచి విద్యుత్ కొత్త కనెక్షన్ల మంజూరులో భారీగా మార్పులు చేర్పులు చోటుచేసుకోనున్నాయి. దీనికి సంబంధించి తెలంగాణ విద్యుత్ నియంత్రణ మండలి కొత్త మార్గదర్శకాలను జారీ చేసింది. గతంలో కరెంటు స్తంభాలు, లైన్ల కోసం.. విద్యుత్ వినియోగదారుల నుంచి దూరం ఆధారంగా కొంత ఫీజును వసూలు చేసేవారు. అయితే ఇక నుంచి దూరాన్ని బట్టి కాకుండా.. ఫిక్స్‌డ్ ఛార్జీలను తీసుకోనున్నారు. మరోవైపు.. గృహ విద్యుత్ కనెక్షన్‌లకు 1 కిలో వాట్ (1 ఖఔ) వరకు రూ.500 తీసుకోనున్నారు. ఇక 1 నుంచి 5 ఖఔ వరకు రూ.500తో పాటు.. ఒక్కో కిలో వాట్‌కి రూ.600 చొప్పున ఫీజును వసూలు చేయనున్నారు. అంటే 5 ఎ్ష వరకు ఉంటే గరిష్ఠంగా రూ.3,500 వరకు ఛార్జీలు వసూలు చేస్తారు. ఈ కొత్త విద్యుత్ కనెక్షన్ల జారీ విధానం గురువారం నుంచి రాష్ట్రవ్యాప్తంగా అమల్లోకి రానుంది. అంటే ఇక నుంచి కొత్తగా విద్యుత్ కనెక్షన్లు తీసుకునే వారు దూరంతో ఎలాంటి సంబంధం లేకుండా.. స్తంభాలు, లైన్ల పేరుతో ఎలాంటి అదనపు భారాన్ని భరించాల్సిన అవసరం ఉండదని సంబంధిత వర్గాలు వెల్లడించాయి.

**ఆన్‌లైన్‌లోనే దరఖాస్తులు**

ఇక కొత్తగా కరెంట్ కనెక్షన్ కావాలనుకునే వారికి.. ఆఫీసుల చుట్టూ తిరిగే పని తప్పనుంది. ఇకపై సంబంధిత పత్రాలు తీసుకుని.. విద్యుత్ అధికారుల వద్దకు వెళ్లాల్సిన అవసరం లేకుండా ఆన్‌లైన్‌లోనే దరఖాస్తు చేసుకునే సౌకర్యాన్ని కల్పించారు. ఏ డిస్కం పరిధిలో కరెంట్ కనెక్షన్ కావాలో ఆ డిస్కంకు చెందిన అఫీషియల్ వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లోనే అప్లై చేసుకోవాల్సి ఉంటుంది. ఆధార్ కార్డుతోపాటు.. ఆస్తి పత్రాలు సహా కావాల్సిన పత్రాలను స్కాన్ చేసి వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేస్తే సరిపోతుంది. ఒకసారి కొత్త విద్యుత్ కనెక్షన్ కోసం అప్లై చేసుకున్న తర్వాత.. ఆ అప్లికేషన్ ఏ దశలో ఉందో ఆన్‌లైన్‌లోనే ఎప్పటికప్పుడు స్టేటస్ చెక్ చేసుకునే సౌకర్యం కూడా ఉంటుంది. ఒకవేళ విద్యుత్ అధికారులు.. కొత్త కనెక్షన్ మంజూరు చేయడంలో ఏదైనా నిర్లక్ష్యం వహిస్తే.. ఆటోమేటిక్‌గానే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసేలా కొత్త మార్గదర్శకాలను జారీ చేశారు. అపార్ట్‌మెంట్లు, గేటెడ్ కమ్యూనిటీలు, భారీ భవంతుల్లో నివసించే వారికి ఈ కొత్త మార్గదర్శకాల్లో కీలక అవకాశం కల్పించారు. ఒక్కొక్కరికీ వ్యక్తిగతంగా కనెక్షన్లు కావాలా లేక.. మొత్తం అందరికీ కలిపి సింగిల్ పాయింట్ కనెక్షన్‌ను తీసుకోవాలా అనేది కూడా వారే ఎంచుకునే సౌకర్యం కల్పించారు. దీనిపై సంబంధిత సొసైటీ సభ్యులు ఓటింగ్ ద్వారా నిర్ణయం తీసుకునేలా విద్యుత్ శాఖ అవకాశం కల్పించింది. మరోవైపు.. గ్రామీణ ప్రాంతాల్లో ఇచ్చే ప్రతి కొత్త విద్యుత్ కనెక్షన్‌కు తప్పనిసరిగా స్మార్ట్ మీటర్లను బిగించుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. ఇలా చేయడం వల్ల నెల నెలా రీడింగ్ తీసుకునే సమయంలో జరిగే అక్రమాలను అరికట్టవచ్చని అధికారులు భావిస్తున్నారు. 10 ఎ్ష వరకు రూఫ్ టాప్ సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేసుకునే వారికి ఇక నుంచి టెక్నికల్ ఫీజిబిలిటీ స్టడీ అవసరం లేకుండా నిబంధనలను మార్చారు. ఈ నిబంధనతో సోలార్ విద్యుత్ వాడేవారికి మరింత ప్రోత్సాహకరంగా మారనుంది.

# మహిళలకు అద్భుత అవకాశం.. నెలకు రూ.25 వేలు సంపాదించే ఛాన్స్..!



హైదరాబాద్: హైదరాబాద్‌లోని మహిళలకు ఉపాధి, భద్రతే లక్ష్యంగా తెలంగాణ మహిళా భద్రత విభాగం ఒక వినూత్న నిర్ణయం తీసుకుంది. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని నాలుగు కమిషనరేట్ల నుండి 500 మంది మహిళలను ఎంపిక చేసి, వారికి ఎలక్ట్రిక్ ఆటో డ్రైవింగ్‌లో శిక్షణ ఇవ్వనున్నారు. ఇందుకోసం వీవీసీ మోటార్స్‌తో అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈ శిక్షణ ద్వారా మహిళలకు కేవలం ఉపాధి మాత్రమే కాకుండా, పర్యావరణ హితమైన రవాణా రంగంలో భాగస్వామ్యం లభిస్తుంది. తెలంగాణ ప్రభుత్వం మహిళా సంక్షేమానికి పెద్దపీట వేస్తోంది. వారికోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తోంది. మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత బస్సు ప్రయాణంతో పాటు.. మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు మంజూరు చేస్తూ స్వయం ఉపాధి పొందేందుకు చర్యలు తీసుకుంటుంది. తాజాగా.. సర్కార్ మరో కీలక నిర్ణయం తీసుకుంది. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో వారికి స్వయం ఉపాధి కల్పించేందుకు రెడీ అయింది. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని 4 పోలీస్ కమిషనరేట్ల పరిధిలో సుమారు 500 మంది మహిళలను ఎంపిక చేయనున్నారు. ఎంపిక చేసిన మహిళలను విద్యుత్ ఆటోడ్రైవర్లుగా తీర్చిదిద్దనున్నారు. ఈ మేరకు తెలంగాణ మహిళా భద్రత విభాగం ముందుకెళ్తోంది. మహిళలకు ఉపాధి కల్పించటమే లక్ష్యంగా వాహన డీలర్‌షిప్ సంస్థ వీవీసీ మోటార్స్‌తో బుధవారం విమెన్ సెఫ్టీ వింగ్ ఎంవోయూ కుదుర్చుకుంది. ఈ మేరకు మహిళా భద్రతా విభాగం కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆ విభాగం అదనపు డీజీపీ చారుసిన్హా సమక్షంలో పోలీసులు అధికారులు వాహన డీలర్‌షిప్ సంస్థ ప్రతినిధులు ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు. ఏడాదిపాటు సాగే ఈ పైలట్ ప్రాజెక్టు ద్వారా మహిళలకు స్వయం ఉపాధి లభించనుందని చారుసిన్హా పేర్కొన్నారు. వీరి ఆటోల్లో మహిళా ప్రయాణికులు మరింత సురక్షితంగా ప్రయాణించొచ్చని వెల్లడించారు. కాగా, ఈ ప్రత్యేక కార్యక్రమంలో మహిళా ప్రతినిధులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇది కేవలం ఉపాధి కల్పన మాత్రమే కాదని... పురుషుల ఆధిపత్యం ఎక్కువగా ఉండే రవాణా రంగంలో మహిళలు తమదైన ముద్ర వేయడానికి ఒక చక్కని వేదికగా నిలుస్తుందని చెబుతున్నారు. ఈ కార్యక్రమం ద్వారా ఆర్థికంగా మహిళలకు ఎంతో మేలు జరుగుతుందని అంటున్నారు. ఎలక్ట్రిక్ ఆటోలు నడపడం వల్ల ఇంధన ఖర్చులు ఉండవని.. కేవలం ఛార్జింగ్ ఖర్చుతోనే వాహనాన్ని నడపవచ్చునని చెబుతున్నారు. దీనివల్ల పెట్రోల్, డీజిల్ వాహనాల డ్రైవర్ల కంటే మహిళా డ్రైవర్లు నెలకు ఎక్కువ లాభాన్ని ఆర్జించే ఛాన్స్ ఉంటుందని అంటున్నారు. సరాసరి.. నెలకు సుమారు రూ.15- 25 వేల వరకు సంపాదించే అవకాశం ఉంటుందని చెబుతున్నారు. అంతేకాకుండా.. మహిళా భద్రత విభాగం నేరుగా పర్యవేక్షించడం వల్ల ఈ మహిళా డ్రైవర్లకు బ్యాంకుల ద్వారా రుణ సదుపాయం, ఇన్సూరెన్స్, లైసెన్స్‌ల జారీ ప్రక్రియ కూడా వేగంగా, సులభంగా పూర్తవుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. సామాజిక భద్రత పరంగా చూస్తే.. నగరంలో మహిళా ఆటో డ్రైవర్ల సంఖ్య పెరగడం వల్ల మహిళా ప్రయాణికులకు రక్షణ భావం పెరుగుతుందని.. ముఖ్యంగా రాత్రి వేళల్లో ప్రయాణించే మహిళా ఐటీ ఉద్యోగులు, విద్యార్థినులు మహిళా డ్రైవర్ల వాహనాల్లో సురక్షితంగా ప్రయాణించవచ్చునని అంటున్నారు.

# మహారాష్ట్ర పులి యాదాద్రికి ఎందుకొచ్చింది.. అక్కడే ఎందుకు తిరుగుతుంది..? అసలు కారణం ఇదేనా..?

హైదరాబాద్: మహారాష్ట్ర అడవుల నుంచి వచ్చిన ఒక పులి యాదాద్రి భువనగిరి జిల్లాలో సంచరిస్తున్న విషయం తెలిసిందే. సొంత భూభాగం, తోడు కోసం రాష్ట్రంలోని పలు జిల్లాల గుండా ప్రయాణిస్తూ ప్రస్తుతం యాదాద్రి భువనగిరి జిల్లాకు చేరుకుందని అటవీ అధికారులు చెబుతున్నారు. ఐదేళ్ల వయసున్న ఈ పులి 500 కిలోమీటర్లకు పైగా ప్రయాణించిందని.. మైనింగ్, అటవీ అడ్డంకుల వల్ల వెనక్కి వెళ్లలేక జనావాసాల వైపు వస్తోందని అంటున్నారు. యాదాద్రి-భువనగిరి జిల్లాలో ఓ పెద్ద పులి కలకలం రేపుతోంది. రెండు వారాలుగా సంచరిస్తున్న పులు స్థానికులకు కంటి మీద కునుకు లేకుండా చేస్తోంది. ట్రాప్ కెమెరాల్లో రికార్డయిన చిత్రాల ఆధారంగా అది మగ పులి అని అటవీ శాఖ అధికారులు గుర్తించారు. మహారాష్ట్రలోని తిప్పేశ్వర్ టైగర్ రిజర్వు నుంచి వచ్చిందని తెలిపారు. ఈ పులి ఆదిలాబాద్, కొమురం భీం ఆసిఫాబాద్, ములుగు, కరీంనగర్, జగిత్యాల, సిద్దిపేట మీదుగా యాదాద్రి భువనగిరికి చేరుకుందని అటవీ అధికారులు తెలిపారు. అలా రావటాని గల కారణాలు.. ఇక్కడే ఎందుకు సంచరిస్తుందనే విషయాలపై క్లారిటీ ఇచ్చారు. వన్యప్రాణి నిపుణుల విశ్లేషణ ప్రకారం.. యాదాద్రి జిల్లాలో తిరుగుతున్నది సుమారు ఐదేళ్ల వయసున్న యంగ్ మగ పులి అని గుర్తించారు. సాధారణంగా పులులు 18 నెలల నుంచి 3 ఏళ్ల వయసు రాగానే తాము పుట్టిన ప్రాంతాన్ని వదిలేస్తాయని.. సొంత సామ్రాజ్యాన్ని ఏర్పరుచుకోవడానికి మరో చోటు బయలుదేరుతాయని చెబుతున్నారు. దీన్నే శాస్త్రీయంగా 'డిస్పర్సల్' అంటారని చెప్పారు. జన్మనిచ్చిన పులులతో పాటు తోబుట్టువులతో పోటీ పడకుండా ఉండటానికి.. తమకంటూ ఒక ప్రత్యేక భూభాగాన్ని, జతకట్టడానికి ఒక ఆడపులి తోడు కోసం వెతుక్కుంటూ ఇవి వందల కిలోమీటర్లు ప్రయాణిస్తాయని అంటున్నారు. అలా ప్రయాణిస్తూనే ఈ పులి మహారాష్ట్ర నుంచి దాదాపు 400-500 కి.మీ ప్రయాణించి యాదాద్రికి చేరుకుందని చెబుతున్నారు. రామగుండం అడవుల వైపు వెళ్లాలని పులి ప్రయత్నించినప్పటికీ... అక్కడ జరుగుతున్న మైనింగ్ కార్యకలాపాల వల్ల వెనక్కి తిరిగి సిద్దిపేట, యాదాద్రి వైపు మళ్లి ఉండొచ్చునని



అంటున్నారు. ఈ పులి దక్షిణం వైపు అంటే అమ్రాబాద్ లేదా నాగార్జున సాగర్ అడవుల వైపు వెళ్లాలని ప్రయత్నిస్తున్నట్లు కనిపిస్తోందని.. కానీ సరైన అటవీ మార్గం దొరక్కపోవడంతో అక్కడక్కడే తిరుగుతూ.. జనావాసాలు, వ్యవసాయ క్షేత్రాల మధ్య చిక్కుకుపోయి ఉంటుందని చెబుతున్నారు. అడవులు పూర్తిగా కుచించుకుపోవటం, అటవీ ప్రాంతాల మధ్య సంబంధం తెగిపోవడంతో పులులు రోడ్లు, గ్రామాలు, వ్యవసాయ భూముల గుండా ప్రయాణించాల్సి వస్తోందని అంటున్నారు. ఈ క్రమంలోనే ఇవి వేటగాళ్ల బారిన పడటం లేదా కరెంటు తీగలకు తగిలి ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఏర్పడుతోందన్నారు. కాగా, ప్రస్తుతం అటవీ శాఖ అధికారులు పులి కదలికలను నిరంతరం గమనిస్తున్నారు. పులికి, స్థానిక ప్రజలకు ఎటువంటి హాని కలగకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు.

# అత్యవసర కాల్స్‌కు త్వరితగతిన స్పందించాలి




రాయల్ జర్నలిజం (బాపట్ల), ఫిబ్రవరి 05:
అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా పటిష్ట భద్రత చర్యలు చేపడుతూ, డ్రోన్ లు, సిసి కెమెరాలతో నిఘా ఉంచి నిరంతరం పర్యవేక్షించాలని జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ పోలీస్ అధికారులను ఆదేశించారు. మహాశివరాత్రి పండుగను పురస్కరించుకొని జిల్లాలోని దేవాలయాల వద్ద తీసుకోవలసిన భద్రతాపరమైన చర్యలపై జిల్లా ఎస్పీ గురువారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం నుండి పోలీస్ అధికారులతో వీడియో కాన్ఫిరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఎస్పీ మాట్లాడుతూ ఫిబ్రవరి 15వ తేదీన జిల్లావ్యాప్తంగా అనేక ప్రాంతాల్లో శివరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతాయన్నారు. బాపట్ల జిల్లాలో ప్రధానంగా చీరాల సబ్ డివిజన్ పరిధిలోని చిన్నగంజాం, రేపల్లె సబ్ డివిజన్ అమృతలూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని గోవాడ, రేపల్లె పోలీస్ స్టేషన్ పరిధిలోని అర్వపల్లి క్షేత్రాలకు భక్తులు భారీగా వచ్చే అవకాశం ఉన్నందున, ఆయా ప్రాంతాల్లో పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. శివరాత్రి సమయంలోనే అసెంబ్లీ సమావేశాలు, పల్నాడు జిల్లాలోని కోటప్పకొండ తిరునాళ్ల ఉన్నందున, వీటిని దృష్టిలో ఉంచుకొని తగిన బందోబస్తు ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. డీఎస్పీలు, సీఐలు, స్టేషన్ ఎస్.హెచ్.ఓలు స్వయంగా దేవస్థానాల వద్దకు వెళ్లి ఆలయం లోపల, వెలుపల ప్రభలు ఏర్పాటు చేసే ప్రదేశాలను పరిశీలించాలన్నారు. భక్తుల రాకపోకలకు ఇబ్బంది కలగకుండా పటిష్టమైన బారికేడింగ్ ఏర్పాటు చేయాలన్నారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా తగిన ముందస్తు చర్యలు తీసుకుంటూ వాహనాల పార్కింగ్ కోసం అనువైన ప్రదేశాలను సిద్ధం చేసుకోవాలన్నారు. ప్రతి దేవాలయం లోనూ, పరిసర ప్రాంతాల్లోనూ తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించాలని, వాటిని పర్యవేక్షించేందుకు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. భక్తుల రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో డ్రోన్ సర్వైలెన్స్ నిర్వహించాలని సూచించారు. ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పటిష్ట భద్రత చర్యలు చేపట్టాలన్నారు. పోలీస్ అధికారులు తమ పరిధిలోని గ్రామాలను తరచుగా సందర్శిస్తూ ఉండాలన్నారు. ప్రతి గ్రామానికి ఒక అడాప్షన్ కానిస్టేబుల్ ను నియమించి స్థానిక ప్రజల నుండి ఎప్పటికప్పుడు సమాచారాన్ని సేకరించాలన్నారు. తద్వారా నేరాలను ఆదిలోనే నియంత్రించేందుకు అవకాశం ఉంటుందన్నారు. పోలీస్ స్టేషన్లలో సెంట్రీ విధులు నిర్వహించే సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, శక్తి యాప్, 112 నంబర్ ల నుండి వచ్చే అత్యవసర కాల్స్ కు వేగంగా స్పందించాలని స్పష్టం చేశారు. మహిళలు, చిన్నారుల పట్ల జరిగే నేరాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. నేరాల దర్యాప్తులో నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని మరియు స్మార్ట్ పోలీసింగ్ అప్లికేషన్లను సమర్థవంతంగా వినియోగించుకోవాలన్నారు. జిల్లాలోని 26 పోలీస్ స్టేషన్లు అన్ని విభాగాల్లో ముందంజలో ఉండాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్ లను ఆకస్మికంగా తనిఖీలు నిర్వహిస్తామన్నారు. పోలీస్ అధికారులు, సిబ్బంది ఎవరైనా విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్.బి ఇన్స్పెక్టర్ జి.నారాయణ, ఎస్.బి2 ఇన్స్పెక్టర్ ఎం.రాంబాబు, సోషల్ మీడియా సెల్ ఇన్స్పెక్టర్ వి.సూర్యనారాయణ, డిసిఆర్బి ఇన్స్పెక్టర్ కె.భుజంగరావు, పీజీఆర్ఎస్ సెల్ ఇన్‌స్పెక్టర్ పి.ప్రభాకర్, జిల్లాలోని డిఎస్పీలు, సిఐలు, ఎస్ఐ లు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు చదువే వజ్రాయుధం

## - డ్వాక్రా సంఘం లో ఉన్న ప్రతి మహిళ చదవడం,వ్రాయడం నేర్చుకోవాలి

## - జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్

**రాయల్ జర్నలిజం (బాపట్ల),ఫిబ్రవరి 05 :**
డ్వాక్రా సంఘంలో ఉన్న ప్రతి మహిళ చదువుకోవడం ద్వారా వ్యక్తిగత అభివృద్ధితో పాటు కుటుంబం, సమాజం ఆర్థిక అభివృద్ధి చెందుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ తెలిపారు. గురువారం ఉదయం ఈతేరు గ్రామం, యం పి పి పాఠశాల ఆవరణలో ఉన్న వయోజన విద్యా కేంద్రం లో వయోజన విద్యాశాఖ ద్వారా నిర్వహిస్తున్న అక్షర ఆంధ్ర అందరికి విద్య మనందరిదీ బాధ్యత కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాలలోని డ్వాక్రా సంఘాలలో ఉన్న ప్రతి మహిళ చదువుకోవడం ద్వారా వ్యక్తిగత అభివృద్ధితో పాటు కుటుంబం, సమాజం ఆర్థికంగా అభివృద్ధి చెందుతుందన్నారు. ప్రతి గ్రామంలో ఉన్న డ్వాక్రా సంఘాలలో ఉన్న మహిళలకు వలెంటర్లు ద్వారా సంఘంలో ఉన్న మహిళలకు చదువు చెప్పడం తో పాటు మహిళలు చదవడం, వ్రాయడం నేర్పించాలని వారికి బుక్స్ ను ఇంటికి పంపించాలన్నారు. వయోజన విద్యా కేంద్రం నందు గ్రామంలోని మహిళలతో కలెక్టర్ స్నేహపూర్వకంగా మాట్లాడారు
అక్షరాస్యత చదువుకోవడం ప్రాముఖ్యతను మహిళలకు కలెక్టర్ వివరించారు.ప్రతి ఒక్కరూ అక్షరాస్యులుగా మారే దిశగా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని, అందులో మహిళల అందరు భాగస్వామ్యం కావడం సంతోషంగా ఉన్నారు. ముఖ్యంగా మహిళలు చదువుకుంటే వారి పిల్లల భవిష్యత్తు మరింత మెరుగుపడుతుందని తెలిపారు. అక్షర ఆంధ్ర కార్యక్రమాన్ని పూర్తిస్థాయిలో వినియోగించుకుని చదవడం, రాయడం నేర్చుకోవాలని మహిళలను ప్రోత్సహించారు.వయోజన విద్య ద్వారా రోజువారీ అవసరాలకు సంబంధించిన విషయాలు, ప్రభుత్వ పథకాలపై అవగాహన పెరుగుతుందని మహిళలకు చూచించారు. మీరు అందరు ఇక్కడికి వచ్చు చదువుకోవడం నాకు చాలా సంతోషంగా ఉందని తెలిపారు.



మీరు ఇతర మహిళలకు ఆదర్శం కావాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రతి మహిళను మీరు ఎప్పటి నుండి చదువుకోవడానికి వస్తున్నారు, ఎన్ని రోజుల్లో చదవడం,వ్రాయడం నేర్చుకుంటారని,మీ పిల్లలు చదువుకున్నారా, ఏమి చేస్తురాని వంటి వివరాలను మహిళలను అడిగి తెలుసుకున్నారు. మీ గ్రామంలో ఏమైనా సమస్యలు ఉన్నాయాని మహిళలను అడగా గ్రామం నందు తాగునీటి సమస్య ఉందని,గ్రామంలో సి సి రోడ్లు, డ్రైనేజీ కాల్వలు ఏర్పాటు చేయాలని మహిళలు కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు.మీరు చెప్పిన సమస్యలు పరిశీలించి చర్యలు తీసుకుంటామని కలెక్టర్ వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మారతమ్మ, పి డి డిఆర్డీఏ.సింగయ్య, తహసీల్దార్ షేక్ సలీమా,డిప్యూటీ యం పి డి ఓ శ్రీరాములు, వయోజన విద్యాశాఖ అధికారులు మధుసూదన రెడ్డి,మనోరంజన్, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, స్వయం సహాయక సంఘాల మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# వాణిజ్య పన్నుల వసూళ్లలో బాపట్ల ప్రథమ స్థానంలో ఉంచాలి

రాయల్ జర్నలిజం (బాపట్ల), ఫిబ్రవరి 05:
వాణిజ్య పన్నుల వసూళ్లలో బాపట్ల ప్రథమ స్థానంలో నిలిచేలా అధికారులంతా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, తెలిపారు. వాణిజ్య పన్నుల వసూలు ప్రక్రియపై జిల్లాస్థాయి కమిటీ సమావేశం స్థానిక కలెక్టరేట్ లో గురువారం జరిగింది. ప్రభుత్వ నిబంధనలను అనుసరించి అధికారులు పనిచేయాల్సి ఉందని కలెక్టర్ చెప్పారు. రాష్ట్రానికి చెందిన పన్నులు పెండింగ్ లేకుండా రావాలన్నారు. సకాలంలో వచ్చేలా సక్రమమైన మార్గంలోనే వసూలు జరగాలన్నారు. జీఎస్టీ పన్నుల రూపంలో బాపట్ల జిల్లా నుంచి రూ.35 కోట్లు వసూలు జరుగుతున్నాయన్నారు. జీఎస్టీ పన్నుల పెంపుదలకు ట్రేడ్ లైసెన్స్ ల జాబితాలను సిద్ధం చేసుకోవాలని అధికారులకు ఆయన సూచించారు. జీఎస్టీ అరియర్స్ పన్నుల వసూలు పెండింగ్ లో ఉండడంపై ఆరా తీశారు. ప్రతి నెల జీఎస్టీ పన్నుల వసూలు లక్ష్యం, వాటి పురోగతిపై అధికారులతో సమీక్షిస్తామన్నారు. పన్నులు సక్రమంగా వసూలు జరగాలంటే అధికారులంతా సమన్వయంతో పనిచేయాల్సి ఉందన్నారు. ఇప్పటికీ బాపట్ల జిల్లాలో పన్నుల వసూలు బాగానే జరుగుతుందని, రానున్న రోజుల్లో అన్నింటిలో బాపట్ల ప్రథమంగా నిలవడమే ముఖ్యమైన్నారు.ఆన్ లైన్ టాక్స్ పేయర్స్ నూతన విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం త్వరలో ప్రవేశపెడుతోందని కలెక్టర్ చెప్పారు. పన్నుల ఎగవేతదారులను అరికట్టడానికి నూతన విధానం ఎంతగానో దోహదపడుతుందన్నారు. పట్టణ ప్రాంతాలలో ట్రేడ్ లైసెన్స్ ల జాబితాలను సిద్ధం చేయాలని మునిసిపల్ కమిషనర్లను ఆయన ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాలలో ట్రేడ్ లైసెన్సుల వివరాలను కార్మిక శాఖ అధికారులు ప్రతి నెల వాణిజ్య శాఖకు ఇవ్వాలన్నారు. రూ.15 వేలు వేతనం తీసుకుని ప్రతి ఒక్కరూ ప్రొఫెషనల్ టాక్స్ చెల్లించాల్సి ఉందన్నారు. ముఖ్యంగా పరిశ్రమలశాఖ



వద్ద లైసెన్సులు పొందిన వారి వివరాలను ఎప్పటికప్పుడు వాణిజ్య శాఖకు నివేదించాలన్నారు. నెలవారీగా లైసెన్సుల మంజూరు, వివరాలను పంపాలన్నారు. ప్రభుత్వ కార్యాలయాలలో రూ.2.5 లక్షలకు మించి ఏదైనా కొనుగోలు జరిగినా, అభివృద్ధి, తదితర నిర్మాణ పనులు చేసినప్పటికీ టీడీఎస్ కింద జీఎస్టీ పన్నులు తప్పనిసరిగా వసూలు చేయాల్సి ఉందన్నారు. గ్రానైట్ పరిశ్రమలు, అనుబంధ పరిశ్రమల నుంచి పన్ను ఎగవేతదారులను అరికట్టాలన్నారు. ఈ ప్రక్రియలో భూగర్భ ఖనిజ, రోడ్లు రవాణా, పోలీస్ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. జిల్లా పరిషత్, పంచాయతీ శాఖల ద్వారా జరుగుతున్న పనులకు గుత్తేదారులు పన్నులు చెల్లించేలా నివేదికలు పంపాలన్నారు.ఈ సమావేశంలో జిల్లా వాణిజ్య పన్నులశాఖ ఉప కమిషనర్ మురళీకృష్ణ, కమిటీలోని వివిధశాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# Jagan condemns Ambati Arrest And Targets CM Babu, Pawan Kalyan!

Andhra Pradesh former chief minister YS Jagan arrived in Andhra Pradesh today in the context of Ambati Ram babu's arrest. He made a series of comments against CM Chandrababu and his series of operations.YSR Congress Party chief YS Jagan Mohan Reddy reacted strongly to the arrest of senior leader Ambati Rambabu and accused the ruling alliance of targeting opposition voices.Speaking to the media, Jagan said that Chief Minister Chandrababu Naidu, Deputy Chief Minister Pawan Kalyan, and minister Nara Lokesh have been using abusive language against political rivals as if it has become normal in state politics. Jagan pointed out that Ambati Rambabu himself admitted he should not have used harsh words, but added that the leader spoke out of fear for his life and under intense political pressure. According to Jagan, instead of understanding the situation, the government chose to arrest him, which he described as an act of political vendetta.He further said that in a healthy democracy, leaders must be allowed to question the government without fear. If someone makes a mistake in their speech, it should be addressed politically, and not through arrests, he argued. Jagan also remarked that if the ruling leaders had the maturity, they should focus on earning respect through governance rather than provoking confrontations.The former Chief Minister alleged that such incidents reflect a decline in democratic values in Andhra Pradesh and warned that suppressing opposition leaders would only weaken public trust in the government.

# Indian Cancer Numbers: Why's AP On The Top?




Andhra Pradesh is one of the leading states in India with extensive GDP and per capita income. But there is this alarming train that is going viral as it is being established that Andhra Pradesh also has the highest number of cancer cases in India.Andhra Pradesh is facing a growing cancer burden, with nearly 1.6 lakh cases reported between 2021 and 2025, according to a draft cancer atlas. About 65 percent of the patients are women, making it a major health concern for the state.District level data shows that Kakinada recorded the highest number of cases at 8,101, followed by Vizianagaram with 7,987 and Guntur with 7,479. The rising numbers have prompted experts to call for stronger awareness programmes, early screening and better medical outreach.Data from the cancer incidence map further underlines the seriousness of the situation. Andhra Pradesh reports 138.8 cases per one lakh people, significantly higher than the national average of 106. This places the state among the top five in India in terms of cancer rate.Kerala has the highest incidence at 166 cases per lakh people, followed by Mizoram at 161.8. Andhra Pradesh ranks next with 138.8, while Karnataka reports 134.3 and Punjab 132.4.The combination of high total cases and a high incidence rate suggests that cancer is becoming a major public health challenge in Andhra Pradesh. Health experts stress the need for large scale awareness campaigns, regular health checkups and improved diagnostic facilities to help detect the disease early and reduce its impact.

# Beware Indians In US: Stop Criticising Trump Now?



The Donald Trump administration in the United States has been taken strong measures in connection with the immigration policies and we are not carrying another shocking development in this regard.Recent reports suggest that the U.S. Department of Homeland Security has quietly requested technology companies to provide information on users who criticize President Donald Trump.This has created a growing concern among many employees, including Indian professionals working in the United States. Social media and online platforms, once considered spaces for free expression, may now be monitored more closely, making any critique of political figures potentially risky.Indian employees, who often work in technology and corporate sectors, are particularly vulnerable because their professional visas can be sensitive to any perceived legal or political issues. Even a casual comment on social media criticizing political leaders could attract unwanted attention or scrutiny.Experts suggest that such employees should exercise caution when expressing political opinions online and avoid sharing content that could be interpreted as critical of high-profile political figures.While freedom of speech is a protected right, the reality of online surveillance and data requests means that public posts may no longer be entirely private. Indian employees in the U.S. are advised to be discreet, use private channels for personal opinions, and stay informed about digital privacy measures to avoid potential complications.

# Meet The Indian Man Whose Name Came 3000 Times In Epstein Files!



State administration has started to slowly declassify the Epstein files, and we are seeing the names of international individuals in the same. Now let us have a look at the Indian origin individual whose name came up more than 3000 times on the Epstein files.Deepak Chopra, the Indian-American author and speaker, is widely recognized for promoting mindfulness, meditation, spirituality, and mind–body healing. Over decades, he has built a global following through books, talks, and workshops that encourage personal transformation and holistic well-being.His teachings blend traditional Indian philosophy with modern wellness practices, making complex spiritual concepts accessible to millions around the world. Chopra has often emphasized the power of consciousness, meditation, and the mind-body connection in achieving health and happiness.However, his name recently surfaced in the Jeffrey Epstein files, appearing an astonishing 3,300 times. Among the emails released, one message from Chopra to Epstein raised eyebrows, where he wrote: “God is a construct. Cute girls are real.”The context and intent of this message remain unclear, but its circulation in the Epstein documents has sparked intense public curiosity and scrutiny.The revelation has prompted discussions about Chopra’s associations, especially given Epstein’s criminal background. While Chopra’s work has inspired many to explore meditation and personal growth, the appearance of his name in these files adds a controversial dimension.This incident underscores how even respected figures can be caught in wider networks that attract attention for reasons beyond their professional contributions, raising questions about judgment, context, and accountability.

# Finally Good News: Trump Going Down On Deportation!



The United States administration under President Donald Trump has been extremely unpredictable and volatile with decisions on the immigration policies. Finally, it appears that Donald Trump has decided to go easy on the immigration regulations and let us have a look into the same.President Trump said that federal authorities will only step into cities to enforce certain rules if local leaders ask for help. He suggested that mayors and governors need to formally request federal action before forces like ICE or Homeland Security act.This statement came amid ongoing debates about federal intervention in cities, especially those led by Democratic officials. However, this does not mean mass deportations will stop or only happen if local leaders say yes. Federal immigration enforcement continues in many cities, including Chicago, Minneapolis, and Boston. Operations like ICE raids are still happening, even in places with sanctuary policies that try to limit cooperation with federal authorities. Many mayors and governors have protested these actions.Trump’s comments mainly focus on federal involvement in protests or defensive actions at federal property, not a complete halt of deportation efforts. The statement has caused confusion because it sounds like cities need to “ask” for deportations, but enforcement continues independently in many cases.Experts say that while the administration is framing federal intervention as conditional, the practical impact on immigration enforcement is limited. Deportations and raids still happen, and cities that oppose them may still face federal actions. The debate over local requests versus federal authority is ongoing.

# Telugu Man Arrested in US For Human Trafficking!

In what could be considered an extremely controversial incident, a Telugu man was allegedly arrested by the United States authorities in connection with human trafficking.Sandy Springs Police arrested eight men during a two-day undercover operation aimed at stopping human trafficking and solicitation in the Atlanta area. The operation targeted illegal sexual activities and sought to protect potential victims from exploitation.Among those arrested is Suhuruth Reddy Chada from Marietta, a Telugu man. The other suspects include Edwin Hernandez-Aguilar from Mableton, Edgar Vazquez Cruz from Sandy Springs, Branden Michael Reiner Boyd from Columbus, David Luna from Marietta, Cyrus Zeerak from Sandy Springs, Edwin Crisostomo Reyes from Norcross, and Bailey Garrison Reed from Oakwood. All eight men have been charged with solicitation.Police described the sting as carefully planned and executed over two days, ensuring the public was not at risk. They said these arrests reflect ongoing efforts to combat human trafficking and protect vulnerable people in the community. Authorities have urged anyone



with additional information about similar crimes to come forward to aid the investigation.The arrests serve as a reminder that human trafficking and solicitation are serious crimes and will be dealt with strictly. Sandy Springs Police confirmed that the investigation is still ongoing, and more arrests could follow as officers continue to gather evidence.


# 2000 Per Hour in U.S.: How Much In India?



The new administration in the New York City has been bringing several formative changes to the employment index and also the general administration of the city at the fundamental level. A big announcement has now been made regarding the minimum wage and here’s a look into the same.The U.S. state of New York has recently introduced a minimum pay rule for grocery delivery workers. Under this rule, apps must pay their workers at least $21.44 per hour, which is about ?2,000, not including tips.This ensures that delivery workers have a stable income, regardless of the number of orders they complete. It also provides some financial security in a job that is usually considered part of the gig economy, where earnings can otherwise be unpredictable.In India, the situation is very different. Delivery workers are mostly paid per order, earning between ?15 and ?40 for each delivery. There is no fixed hourly minimum, so income varies widely.A worker’s earnings depend on factors such as distance, demand, and the incentive schemes offered by the apps. On busy days, a worker may earn well, but on slow days, income can be very low.This contrast highlights the differences in labor protections between countries. While New York’s law guarantees a minimum hourly wage and helps workers plan their finances, many delivery workers in India face uncertainty every day.The lack of guaranteed wages means they often have to work long hours just to make a decent income. The gap shows how much regulation can impact worker security and overall livelihood.

RNI : APBIL/2023/86665
రాయల్ జర్నలిజం
నిజానికి రాయల్ స్వరం
ROYAL JOURNALISM







# ఆ తప్పిదంతోనే గెలిచే మ్యాచ్‌లో ఓడాం: అఫ్గాన్ కెప్టెన్



పవర్ ప్లేలోనే భారత ఓపెనర్లు వైభవ్ సూర్యవంశీ, ఆరోన్ జార్జ్ ఇచ్చిన క్యాచ్‌లను నేలపాలు చేయడం తమ ఓటమిని శాసించిందని అఫ్గానిస్థాన్ అండర్ 19 కెప్టెన్ మహబూబ్ ఖాన్ అన్నాడు. బౌలర్లు కూడా సరైన లెంగ్త్‌లో బౌలింగ్ చేయలేకపోయారని, దాంతోనే గెలవాల్సిన మ్యాచ్‌లో ఓటమిపాలయ్యామని చెప్పాడు. అండర్ 19 ప్రపంచకప్ 2026లో భాగంగా భారత్‌తో బుధవారం జరిగిన రెండో సెమీఫైనల్లో అఫ్గానిస్థాన్ 7 వికెట్ల తేడాతో ఓటమిపాలైంది.310 పరుగుల భారీ లక్ష్యాన్ని అఫ్గానిస్థాన్ కాపాడుకోలేకపోయింది. 22 పరుగుల వ్యక్తిగత స్కోర్ వద్ద వైభవ్ సూర్యవంశీ, 20 పరుగుల వ్యక్తిగత స్కోర్ వద్ద ఆరోన్ జార్జ్ ఇచ్చిన సునాయస క్యాచ్‌లను అఫ్గాన్ ఫీల్డర్లు వదిలేసారు. దాంతో వైభవ్ సూర్యవంశీ (33 బంతుల్లో 9 ఫోర్లు, 4 సిక్స్‌లతో 68) విధ్వంసకర హాఫ్ సెంచరీతో చెలరేగగా.. ఆరోన్ జార్జ్(104 బంతుల్లో 15 ఫోర్లు, 2 సిక్స్‌లతో 115)సెంచరీతో కదం తొక్కాడు. దాంతో అఫ్గాన్‌కు ఓటమి తప్పలేదు.ఈ మ్యాచ్ అనంతరం మాట్లాడిన అఫ్గాన్ కెప్టెన్ మహబూబ్ ఖాన్.. ఈ తప్పిదాలతోనే 310 పరుగుల భారీ లక్ష్యాన్ని కాపాడుకోలేకపోయామని తెలిపాడు. ఈ మ్యాచ్‌లో ఓడినా ఈ టోర్నీలో తమ జట్టు ప్రదర్శన పట్ల గర్వంగా ఉందని చెప్పాడు. ‘ 310 పరుగులు మంచి స్కోర్. కానీ తొలి పవర్ ప్లేలో మేం రెండు క్యాచ్‌లు వదిలేసాం. బౌలర్లు సరైన లెంగ్త్‌లో బౌలింగ్ చేయలేకపోయారు. అందుకే మేం మ్యాచ్ ఓడిపోయాం. ఈ రోజు మా బ్యాటింగ్ చాలా బాగుంది. 310 పరుగులు చేయడం అనేది చాలా పెద్ద స్కోర్. కానీ ఈ రోజు మాకు కలిసిరాలేదు.ఫైసల్ అద్భుతమైన ఆటగాడు. ఈ టోర్నీలో అత్యధిక పరుగులు చేశాడు. నియాజై కూడా అద్భుతంగా బ్యాటింగ్ చేశాడు. ఆ అల్లా దయంతో ఫైసల్ భవిష్యత్తులో స్టార్ క్రికెటర్‌గా ఎదుగుతాడు. అతను చాలా కష్టపడుతాడు. భవిష్యత్తులో అతను తప్పకుండా గొప్ప ఆటగాడు అవుతాడు. ఉదయం పిచ్ బ్యాటింగ్‌కు అనుకూలించింది. రెండో ఇన్నింగ్స్‌లో కూడా ఏం మారలేదు. బౌలర్లు డిఫెండ్ చేసుకోవడానికి ఇది పెద్ద స్కోరే. కానీ ఈ రోజు మాకు కలిసిరాలేదు. ఈ టోర్నీలో మా జట్టు ప్రదర్శన పట్ల సంతోషంగా ఉన్నాను. మేం సెమీ ఫైనల్ చేరడానికి చాలా కష్టపడ్డాం. అందుకు కెప్టెన్‌గా నేను గర్వపడుతున్నాను.’అని మహబూబ్ ఖాన్ చెప్పుకొచ్చాడు.

# నేనే ఓపెనర్ అని ఈ మ్యాచ్‌కు ముందే చెప్పారు: ఇషాన్ కిషన్

ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026 ముందు టీమిండియాకు అదిరిపోయే ప్రాక్టీస్ లభించింది. సౌతాఫ్రికాతో నవీ ముంబై వేదికగా బుధవారం జరిగిన ఏకైక ప్రాక్టీస్ మ్యాచ్‌లో సమష్టిగా రాణించిన టీమిండియా 30 పరుగుల తేడాతో గెలుపొందింది. మరోసారి ఇషాన్ కిషన్(20 బంతుల్లో 2 ఫోర్లు, 7 సిక్స్‌లతో 53)విధ్వంసకర బ్యాటింగ్‌తో మ్యాచ్ విన్నింగ్ ప్రదర్శన కనబర్చాడు.ఈ మ్యాచ్‌లో అతను ఓపెనర్‌గా బరిలోకి దిగాడు. తిలక్ వర్మ రీఎంట్రీ ఇవ్వడంతో ఇషాన్ కిషన్‌కు ఓపెనర్‌గా ప్రమోషన్ దక్కగా.. సంజూ శాంసన్ తుది జట్టులో చోటు కోల్పోయాడు. టీ20 ప్రపంచకప్ 2026 టోర్నీలోనూ టీమిండియా ఇదే కాంబినేషన్‌ను కొనసాగించనుంది.అయితే ఈ వార్మప్ మ్యాచ్‌కు ముందే తాను ఓపెనింగ్ చేయబోతున్నట్లు టీమిండియా మేనేజ్‌మెంట్ తెలిపిందని ఇషాన్ కిషన్ అన్నాడు. ఈ మ్యాచ్ అనంతరం బ్రాడ్‌కాస్టర్‌తో మాట్లాడిన ఇషాన్ కిషన్.. పిచ్, బౌన్స్‌ను నమ్మి షాట్లు ఆడానని తెలిపాడు.‘ఈ వార్మప్ మ్యాచ్‌లో ఓపెనింగ్ చేయబోతున్నట్లు నాకు ఒక రోజు ముందే తెలిసింది. ప్రస్తుత క్షణంలో ఉండటం, బంతిని గమనిస్తూ అవసరమైన షాట్లు ఆడటం, సరైన మానసిక స్థితిని కలిగి ఉండటం, బంతిని నిశితంగా చూడటం నా బ్యాటింగ్ శైలి. నేను కేవలం వికెట్, బౌన్స్‌ను నమ్మి ఆడాను. ఈ వికెట్‌పై మా బౌలర్లు అద్భుతంగా బౌలింగ్ చేశారు. ఆటను మెరుగుపర్చుకోవడానికి ఎప్పుడూ అవకాశం ఉంటుంది.’అని ఇషాన్ కిషన్ చెప్పుకొచ్చాడు.ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన భారత్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్లకు 240 పరుగుల భారీ స్కోర్ చేసింది. ఇషాన్ కిషన్(20 బంతుల్లో 2 ఫోర్లు, 7 సిక్స్‌లతో 53) హాఫ్ సెంచరీతో సత్తా చాటగా.. తిలక్ వర్మ(19 బంతుల్లో 3 ఫోర్లు, 3 సిక్స్‌లతో 45) తృటిలో హాఫ్ సెంచరీ చేజార్చుకున్నాడు. సూర్యకుమార్ యాదవ్(16 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్స్‌లతో 30) తన జోరు కొనసాగించగా.. అక్షర్ పటేల్(23 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్స్‌లతో 35 నాటౌట్) దూకుడుగా ఆడాడు.అనంతరం సౌతాఫ్రికా 20 ఓవర్లలో 7 వికెట్లకు 210 పరుగులు చేసి ఓటమిపాలైంది. ఎయిడెన్ మార్క్‌రమ్(19 బందుల్లో 2 ఫోర్లు, 4 సిక్స్‌లతో 38), ర్యాన్ రికెల్టన్(21 బంతుల్లో 4 ఫోర్లు, 3 సిక్స్‌లతో 44), జాసన్ స్మిత్(23 బంతుల్లో 4 ఫోర్లు, సిక్స్‌తో 35), ట్రిస్టన్ స్టబ్స్(21 బంతుల్లో ఫోర్, 4 సిక్స్‌లతో 45 నాటౌట్), మార్కో జాన్సెన్(16 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్స్‌లతో 31) రాణించారు. భారత బౌలర్లలో అభిషేక్ శర్మ(2/32) రెండు వికెట్లు తీయగా.. అర్ష్‌దీప్ సింగ్, శివమ్ దూబే, వరుణ్ చక్రవర్తీ, అక్షర్ పటేల్ తలో వికెట్ తీసారు. ఈ ప్రాక్టీస్ మ్యాచ్‌కు జస్‌ప్రీత్ బుమ్రా దూరంగా ఉన్నాడు.

# బాత్రూమ్ లో ‘మసూద’ బ్యూటీ అందాల ఆరబోత.. ఫోటోలు వైరల్!




ప్రస్తుత కాలంలో హీరోయిన్లు వరుస పెట్టి సినిమాలలో అవకాశాలు అందుకుంటూ అభిమానులను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. ముఖ్యంగా సినిమా పెద్దదా చిన్నదా అని ఆలోచించకుండా అవకాశం వస్తే చాలు తమను తాము నిరూపించుకోవాలని చూస్తున్న హీరోయిన్స్ లో బాంధవీ శ్రీధర్ కూడా ఒకరు. ప్రముఖ దర్శకుడు సాయికిరణ్ దర్శకత్వంలో వచ్చిన హారర్ థ్రిల్లర్ ‘మసూద’ చిత్రంతో తనను తాను ప్రూవ్ చేసుకొని అందరిని ఆశ్చర్యపరిచింది. ముఖ్యంగా ఈ సినిమాలో కీలకపాత్ర పోషించిన ఈ తెలుగమ్మాయి తాజాగా ఇన్స్టాగ్రామ్ వేదికగా కొన్ని ఫోటోలను పంచుకుంది.అయితే సాధారణంగా హీరోయిన్స్ తమ గ్లామర్ ఫోటోలను పంచుకోవడానికి ఎక్కువగా ప్రత్యేకంగా ఫోటోషూట్ నిర్వహిస్తూ ఉంటారు. కొంతమంది బెడ్ రూమ్లో మరి కొంతమంది గార్డెన్ ఏరియా ఇంకొంతమంది తమకు నచ్చిన ప్రదేశాలలో ఫోటోషూట్ నిర్వహిస్తూ వాటిని అభిమానులతో పంచుకుంటూ ఉంటారు. అయితే ఈ అమ్మడు తాజాగా బాత్రూం నుండి స్టిల్స్ పంచుకోవడంతో అభిమానులు, నెటిజన్లు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. అసలు ఫోటోషూట్ తీయించుకోవడానికి వేరే ప్లేస్ దొరకలేదా? అంటూ సరదాగా కామెంట్లు చేస్తూ ఉండడం గమనార్హం.లేటెస్ట్ అవుట్ ఫిట్ తో ట్రెండీ లుక్ లో ఫోటోలకు ఫోజులిస్తూ ఫోటోలు పంచుకుంది. ముఖ్యంగా ఈమె ఇచ్చిన ఫోజులకు అభిమానులు, నెటిజన్లు పలు రకాల కామెంట్లు చేస్తూ కామెంట్ బాక్స్ నింపేస్తున్నారు. ఏది ఏమైనా ఇక్కడ తన అందాలతో అభిమానులను ఆశ్చర్యపరచడమే కాకుండా ఇలా ట్రెండీగా ఫోటోషూట్ చేసి మరింత పాపులారిటీ సొంతం చేసుకునే ప్రయత్నం చేస్తుంది ఈ చిన్నది. మొత్తానికైతే ఈమె.. షేర్ చేసిన ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి.బాంధవీ శ్రీధర్.. ఈమె మోడల్గా తన కెరీర్ ను మొదలుపెట్టి, ఆ తర్వాత నటిగా ఇండస్ట్రీలోకి అడుగు పెట్టింది. తెలంగాణలోని హైదరాబాదులోనే పుట్టి పెరిగిన ఈమె బాల నటిగా తన నటన జీవితాన్ని ప్రారంభించింది. మిస్టర్ పర్ఫెక్ట్, మొగుడు, రామయ్య వస్తావయ్య, మజ్ను వంటి అనేక చిత్రాలలో చైల్డ్ ఆర్టిస్ట్ గా నటించి తనకంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపును సొంతం చేసుకుంది బాంధవి. 2019లో మిస్ ఇండియా ఆంధ్రప్రదేశ్ 2019, మిస్ ఇండియా ఫ్యాషన్ ఐకాన్ 2019 టైటిల్స్ ను కూడా గెలుచుకుంది. ఇక 2022లో సాయికిరణ్ దర్శకత్వంలో వచ్చిన హారర్ థ్రిల్లర్ మూవీ మసూద ద్వారా నటన రంగ ప్రవేశం చేసింది. ఇందులో నాజియా అనే పాత్రలో నటించి నటిగా ప్రేక్షకులను మెప్పించింది. ఈ పాత్ర బాంధవికి మంచి ఇమేజ్ ను అందించింది.ఆ తర్వాత 2024లో తమిళ క్రైం థ్రిల్లర్ ‘లైట్ హౌస్’ లో ఒక పాత్ర పోషించిన ఈమె.. సన్నీ డియోల్ సరసన నటించిన యాక్షన్ థ్రిల్లర్ ‘ జాట్ ‘ ఈమె కెరీర్ కు మంచి ఊపునిచ్చింది..2025 లో వచ్చిన ఈ సినిమాతో బహుముఖ ప్రజ్ఞాశాలిగా పేరును దక్కించుకుంది. ఇకపోతే ప్రస్తుతం మరో ప్రాజెక్టు ప్రకటించలేదు కానీ ఈ మధ్యకాలంలో హీరోయిన్గా అవకాశాలను దక్కించుకోవడానికి నిత్యం సోషల్ మీడియాలో యాక్టివ్గా ఉంటూ గ్లామర్ ఫోటోలతో పిచ్చెక్కించే ప్రయత్నం చేస్తోంది. ఏది ఏమైనా బాంధవీ షేర్ చేసిన ఈ ఫోటోలు అభిమానులను విపరీతంగా ఆకట్టుకుంటున్నాయి. ఈమెకు హీరోయిన్గా అవకాశం ఇవ్వాలని అభిమానులు కూడా కామెంట్లు చేస్తున్నారు.

# చీరకట్టులో దివి అందాలు చూడతరమా?



ఒకవైపు సినిమాలలో అవకాశాలు అందుకుంటూనే.. మరొకవైపు సోషల్ మీడియాలో అందాల ఆరబోతతో ఫాన్స్ ను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. అలాంటి వారిలో దివి కూడా ఒకరు. 2019లో వచ్చిన మహేష్ బాబు ‘మహర్షి’ సినిమా ద్వారా సినిమా రంగంలోకి అడుగు పెట్టింది. ఇక ఈ సినిమాలో నటిగా పెద్దగా గుర్తింపు రాకపోయినా.. బిగ్ బాస్ తెలుగు సీజన్ 4 లో కంటెస్టెంట్ గా పాల్గొని ఊహించని ఇమేజ్ సొంతం చేసుకుంది. 2020లో హైదరాబాద్ టైమ్స్ టీవీ పరిశ్రమకు చెందిన మోస్ట్ డిజైరబుల్ ఉమెన్ గా అవార్డు కూడా అందుకుంది ఈ ముద్దుగుమ్మ.ఈ మధ్యకాలంలో నిత్యం సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ గ్లామర్ ఒలకబోస్తూ ప్రేక్షకులను ఆకట్టుకుంటున్న దివి తాజాగా మరోసారి చీరకట్టులో గ్లామర్ డోస్ పెంచేసింది. నడుము అందాలను చూపిస్తూ తన గ్లామర్ తో హైలెట్గా నిలిచింది .చక్కగా జుట్టును ముడి వేసుకొని.. స్టోన్ తో డిజైన్ చేసిన చెవి దుద్దులు పెట్టుకున్న ఈమె.. మెడను సింపుల్ చైన్ తో ఫుల్ ఫీల్ చేసింది. ఇక ఎర్రటి గాజులు ధరించి మరింత అందంగా ముస్తాబయింది ఈ ముద్దుగుమ్మ. మొత్తానికైతే చూడ చక్కని బొమ్మలా అందరి దృష్టిని ఆకర్షించింది దివి అంటూ ఆమె అభిమానులు కామెంట్లు చేస్తున్నారు. ఏదేమైనా చాలా రోజుల తర్వాత ఇలా సింపుల్ లుక్ లో చీర కట్టులో కూడా అందరి హృదయాలు దోచుకుంది దివి.ఇదిలా ఉండగా ఇటీవల ఒక ఇంటర్వ్యూలో పాల్గొన్న దివి4 తన కెరియర్ లో జరిగిన పలు విషయాలను అభిమానులతో పంచుకుంది. అలాగే ఒక ఇంటర్వ్యూలో పాల్గొని వ్యక్తిగత స్వేచ్ఛ , సమాజంలో మహిళల పట్ల అవగాహన గురించి లోతైన చర్చను ప్రారంభించింది . అందులో భాగంగానే ఒక పబ్ ఈవెంట్ కి అతిధిగా వెళ్ళినప్పుడు ఎదురైన సంఘటన గురించి చెప్పుకొచ్చింది. దివి మాట్లాడుతూ..” ఇటీవల ఒక పబ్ ఈవెంట్ కి అతిథిగా వెళ్లాను. చుట్టూ బాడీగార్డ్లు ఉన్నప్పటికీ కూడా ఒక వ్యక్తి నా నడుముకి గిల్లాడు. ఆ సంఘటన జరిగిన వెంటనే వెనక్కి తిరిగి ఆ వ్యక్తిని కొట్టి అక్కడి నుంచి వెళ్ళిపోయాను.అయితే ఈ చర్య పట్ల నాకు ఏమాత్రం పశ్చాతాపం లేదు. ఒకవేళ నేను అలా స్పందించకపోతే భవిష్యత్తులో బాధపడేదాన్నేమో.. నా చుట్టూ భద్రత ఉన్నప్పటికీ ఈ సంఘటన జరిగింది.. అయితే ఇది నా దుస్తుల వల్ల జరగలేదు” అంటూ నొక్కి మరీ చెప్పింది దివి.. సౌకర్యవంతమైన టీ షర్టు ధరించినప్పటికీ ఒక ఆకతాయి ఇలా చేయడం నాకు ఏమాత్రం నచ్చలేదు. అందుకే చర్యకు ప్రతిచర్య జరిగింది అంటూ చెప్పుకొచ్చింది..ప్రస్తుతం దివి చేసిన ఈ కామెంట్లు సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి. ఏది ఏమైనా మహిళల వస్త్రధారణ పై కామెంట్లు వస్తున్న నేపథ్యంలో తాను సభ్యతగా ఉన్నప్పటికీ ఇతరుల వల్ల ఇబ్బందులు పడాల్సి వస్తోందని ఇన్ డైరెక్ట్ గా చెప్పుకొచ్చింది.

# చిరు, పవన్, చరణ్ ఓకే.. మరి నాని సంగతేంటి?



టాలీవుడ్ లో రిలీజ్ డేట్స్ వ్యవహారం హాట్ టాపిక్ గా మారిందనే చెప్పాలి. ఎందుకంటే ఇప్పటికే సెట్స్ పై ఉన్న బడా సినిమాల విడుదల తేదీలు ఆయా మేకర్స్ ప్రకటిస్తున్నా.. ఆ డేట్స్ కు మాత్రం రిలీజ్ చేయడం లేదు. వివిధ కారణాలతో పోస్ట్ పోన్ చేసుకుంటూ వస్తున్నారు. దీంతో ఆయా హీరోల ఫ్యాన్స్ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముందే ప్లాన్ చేసుకుని డేట్స్ ఫిక్స్ చేయండని కోరుతున్నారు.అదే సమయంలో తమ అభిమాన హీరోల చిత్రాల విడుదల తేదీలపై క్లారిటీ ఇవ్వాలని కూడా పోస్టులు పెడుతూనే ఉన్నారు. అందులో ముఖ్యంగా చిరంజీవి విశ్వంభర, పవన్ కళ్యాణ్ ఉస్తాద్ భగత్ సింగ్, రామ్ చరణ్ పెద్ది, నాని ది ప్యారడైజ్ చిత్రాల కోసమే ఎక్కువ పోస్టులు కనిపిస్తున్నాయి. అయితే ముందుగా ఉస్తాద్ భగత్ సింగ్ విషయానికొస్తే.. ఆ సినిమా షూటింగ్ ఇప్పటికే కంప్లీట్ అయిపోయింది.హరీష్ శంకర్ దర్శకత్వం వహిస్తున్న ఉస్తాద్ పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. ముందు నుంచి వేసవిలో రిలీజ్ చేస్తామని మేకర్స్ చెబుతున్నా.. విడుదల తేదీని ప్రకటించలేదు. కానీ తాజాగా మార్చి 26న సినిమా విడుదల చేస్తామని వెల్లడించారు. పవర్ ఫుల్ పోస్టర్ ను కూడా రిలీజ్ చేశారు. అదే సమయంలో చరణ్ పెద్ది మూవీ.. అదే నెల 27న రిలీజ్ చేస్తామని మేకర్స్ ఎప్పుడో ప్రకటించారు.బుచ్చిబాబు తెరకెక్కిస్తున్న ఆ సినిమా ఇప్పుడు సెట్స్ పైనే ఉంది. ప్లాన్ ప్రకారమే షూటింగ్ జరుగుతుందని టాక్ వచ్చినా.. రీసెంట్ గా వాయిదా పడుతుందని వార్తలు వచ్చాయి. ఇప్పుడు అదే నిజమైంది. మార్చి 27వ తేదీన బదులు.. ఏప్రిల్ 30వ తేదీన సినిమా రిలీజ్ చేస్తున్నట్లు అనౌన్స్మెంట్ వచ్చింది. అయితే పెద్ది వాయిదా పడడం వల్ల.. ఉస్తాద్ భగత్ సింగ్ మార్చి 26వ వస్తుందని చెప్పడంలో డౌట్ అక్కర్లేదు.విశ్వంభర మూవీ గత ఏడాది సంక్రాంతికి రిలీజ్ కావాల్సి ఉంది. కానీ పోస్ట్ ప్రొడక్షన్ పనుల వల్ల ఆలస్యమవుతూ వచ్చింది. కొన్ని నెలల క్రితం చిరంజీవినే.. సమ్మర్ లో విశ్వంభర రిలీజ్ చేస్తామని హామీ ఇచ్చారు. కానీ విడుదల తేదీ అనౌన్స్ చేయలేదు. ఇప్పుడు జులై 9 లేదా 10వ తేదీన ఆ సినిమా... థియేటర్స్ లో విడుదల అవ్వనున్నట్లు సినీ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది. త్వరలో ప్రకటించనున్నారట.ఇక ది ప్యారడైజ్ విషయానికొస్తే.. శ్రీకాంత్ ఓదెల తెరకెక్కిస్తున్న ఆ సినిమా షెడ్యూల్ ప్రకారం మార్చి 26న రిలీజ్ కావాల్సి ఉంది. కానీ షూటింగ్ పార్ట్ చాలా పెండింగ్ ఉండడంతో పోస్ట్ పోన్ కన్ఫర్మ్. అందుకే అదే రోజు ఉస్తాద్ భగత్ సింగ్ రిలీజ్ అవుతుంది. అయితే ప్యారడైజ్ మూవీ ఎప్పుడు రిలీజ్ అవుతుందో తెలియడం లేదు. అలా ఉస్తాద్, పెద్ది కొత్త డేట్స్ రాగా... విశ్వంభర తేదీ ఆల్మోస్ట్ ఫిక్స్ అవ్వగా.. ప్యారడైజ్ విషయంలో మాత్రం ఇంకా క్వశ్చన్ మార్కే.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM